ANDHRA JYOTI, VIJAYAWADA Regd, No. HVJ 37

ఆంధ్రజ్యోతి

ఉదయం

★★★ Telephones 74212 74343

ఎడిటర్ . వార్ల వెంకటేశ్వరరావు

121983

సంపుటి 15
సంచిక 112

విజయవాడ, అక్టోబరు 23, 1974 బుధవారం

4 పేజీలు
25 పైసలు

భర్త ఘాతుకం

బొంబాయి, అక్టోబరు 22—ఇంటిబట్టుడు, మూడునెలల అద్దెబకాయి చెల్లించడానికి 70 రూపాయలు చేతిలో పెట్టినపుడు, భార్య తీసుకోవడానికి నిరాకరించడంతో ఆగ్రహించిన భర్త, ఆమెపై కిరసనాయిలుపోసి నిప్పు అంటించిన ఉదంతం మొన్న ఇక్కడ జరిగింది ఈ ఘాతుకానికి గురైన ఆమె పేరు రంజనాషెల్కె. వయసు 22 సంవత్సరాలు

రంజన చీరెకు నిప్పు అంటుకుని, మంటలు వ్యాపించడంతో, భర్త తండ్రకాంత్ పారిపోయాడు రంజనాను ఆసుపత్రిలో చేర్చారు

మానసిక వ్యాధికి కారణం

న్యూఢిల్లీ అక్టోబర్ 22— దీర్ఘకాల చెవుడు మానసిక వ్యాధికి ప్రధాన కారణం కావచ్చునని బ్రిటిష్ శాస్త్రవేత్తల బృందం తెలియజేసింది పిచ్చాసుపత్రిలో చేరిన దాదాపు సగంమంది కొన్ని సంవత్సరాలుగా చెవుడుతో బాధపడుతున్నట్టు సర్ మార్టిన్ రాత్ అతని సహచరులు చేసిన పరిశీలనలో వెల్లడైంది

జిల్లా కాంగ్రెసు కమిటీల కార్యవర్గాల జాబితా: పి.సి.సి. అధ్యక్షుని ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ అక్టోబర్ 22—రాష్ట్రంలో వివిధ జిల్లాల కాంగ్రెసు కమిటీలకు చెందిన కార్యవర్గ సభ్యుల పేర్లకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ నెడు పత్రికలకు విడుదలచేశాడు

ఆ జాబితాకు పి ఐ ఎ ఎ అధ్యక్షుడు ఆమోదించారని ఆయన చెప్పాడు

జిల్లాలవారిగా వివరాలు

శ్రీకాకుళం జిల్లా

అధ్యక్షుడు శ్రీ టి రామదాస్ ఉపాధ్యక్షులు శ్రీ పి వై కొండ శ్రీ వెంకటరమణనాయుడు శ్రీ పి వి అప్పలనాయుడు కార్యదర్శులు : శ్రీయుతులు టి సత్యనారాయణ డి కొండలరావు డి సీతారామనాయుడు కోశాధికారి శ్రీ డి రాజశేఖరం

విశాఖ జిల్లా

అధ్యక్షుడు శ్రీ పి వి కృష్ణమూర్తి రాజు ఉపాధ్యక్షులు శ్రీయుతులు జి కృష్ణమూర్తి నాయుడు కె పరమేశ్వర రావు డాక్టర్ (శ్రీమతి) బి కళావతి కార్యదర్శులు శ్రీయుతులు ఎం ఎస్ రాజు అరాధ్యుల అప్పారావు కె హరనాథ్ కోశాధికారి శ్రీ కొమ్మూరు అప్పల స్వామి

తూర్పు గోదావరిజిలా

అధ్యక్షుడు: శ్రీ ఆర్ తిరుపతిరావు ఉపాధ్యక్షులు శ్రీయుతులు బోతుల వీరభద్ర రావు మున్నస రామారావు శ్రీపతి కంతి పూడి కమలాదేవి - కార్యదర్శులు శ్రీయుతులు బొల్లా వెంకట సత్యనారాయణ మూర్తి తోట వెంకట సూర్యనారాయణ నల్లమిల్లి మాలారెడ్డి కోశాధికారి ఎస్ కె మొహమ్మద్

పశ్చిమ గోదావరిజిల్లా

అధ్యక్షుడు శ్రీ బడదాలా మృత్యుంజయరావు ఉపాధ్యక్షులు శ్రీయుతులు కాదేవల్లి సుసలయ్య వి కనకదుర్గవెంకట సత్యనారాయణరాజు శీర్ల బ్రహ్మయ్య కార్యదర్శులు శ్రీ గొద్దె వెంకటేశ్వరరావు నంగూరి రామారావు కొమ్మా రామచంద్ర రావు యాదవ్—కోశాధికారి శ్రీ ఉమ్మల తల్లి వీరభద్రరావు

కృష్ణా జిల్లా

అధ్యక్షుడు శ్రీ ఆర్ బి ఆర్ ఎస్ శ్రేష్ఠి ఉపాధ్యక్షుడు శ్రీయుతులు బండారు వెంకట్రామయ్య పుప్పగుంట శివరామకృష్ణయ్య కటారి సత్యనారాయణరావు కార్యదర్శులు శ్రీయుతులు లింగమనేని పెదకుటుంబరావు వాసిరెడ్డి మంజుశ్రీ, పై. వి రాఘవరావు, కోశాధికారి శ్రీ సిరిపెట్టి సత్యనారాయణ.

విజయవాడ సిటి

అధ్యక్షుడు : డాక్టర్ దమ్మాలపాటి రామారావు ఉపాధ్యక్షులు : శ్రీయుతులు పోతిన చిన్న, సజ్జా కోటిసూర్యప్రకాశరావు, కూనల పూర్ణచంద్రరావు, కార్యదర్శులు : శ్రీయుతులు చింతపల్లి రామచంద్రరావు, ఉప్పలూరి మల్లికార్జునశర్మ, రావూరి మస్తానరావు. కోశాధికారి : శ్రీ హమీదుల్లా సాహెబ్.

గుంటూరు జిల్లా

అధ్యక్షుడు : శ్రీ ఉన్నవ చింపయ్య. ఉపాధ్యక్షులు : శ్రీయుతులు ఎర్రేడు నాగిరెడ్డి, లంకపల్లి రాఘవయ్య, ఎస్. ఎం. నజార్, కార్యదర్శులు : శ్రీయుతులు పి. దశరథరామయ్య, అల్లంనెట్టి విశ్వేశ్వర రావు, గోలి వీరాంజనేయులు. కోశాధికారి : శ్రీ గొలను కొండలరావు.

ప్రకాశం జిల్లా

అధ్యక్షుడు: శ్రీ ఎన్. చెంచురామ నాయుడు, ఉపాధ్యక్షులు: శ్రీయుతులు ఎం. భాస్కరరెడ్డి, దగ్గుబాటి చెంచురామయ్య. వేమవరపు వెంకటేశ్వర్లు. కార్యదర్శులు: శ్రీయుతులు గరికపాటి సీతారామయ్య. బి. వెంకటేశ్వరరెడ్డి, బి. కొండయ్య, కోశాధికారి: శ్రీ చావలి సంజీవరావు.

నెల్లూరు జిల్లా

అధ్యక్షుడు : శ్రీ ఏ. భక్తవత్సలరెడ్డి. ఉపాధ్యక్షులు : శ్రీయుతులు చక్కా సత్యనారాయణ—గుప్తా బండి వెంకటరమణారెడ్డి శ్రీమతి - రేదాల దమయంతీదేవి, కార్యదర్శులు శ్రీయుతులు పి. వి. శేషారెడ్డి, ఆర్. దెవదానం. కె. ఎల్. నారాయణ రావు. కోశాధికారి : శ్రీ మహమ్మద్ ఐహీ దుద్దీన్ అహ్మద్.

చిత్తూరు జిల్లా

అధ్యక్షుడు : శ్రీ పి. ఆర్. మాధవరావు. ఉపాధ్యక్షులు : శ్రీయుతులు డి. శ్రీకృష్ణ. డాక్టర్ సి. వి. ఎల్. నారాయణ, గంగమ నాయుడు. కార్యదర్శులు : శ్రీయుతులు టి. ఘంటికా చలపతిరాజు, పి. అమరనాథ్, ఎం.సి. నారాయణరెడ్డి. కోశాధికారి : శ్రీ సి. వి. చెంచుకృష్ణారెడ్డి.

కడప జిల్లా

అధ్యక్షుడు : శ్రీ జి. రంగారెడ్డి. ఉపాధ్యక్షులు : శ్రీయుతులు మహమ్మద్ అబ్బుల్లా, పి. చెంగయ్యనాయుడు. శ్రీమతి ఏ. వి. రాజకుమారి, కార్యదర్శులు : శ్రీయుతులు జంకా వెంకటసుబ్బయ్య. ఈశ్వరరెడ్డి. బి. చిదంబరం. కోశాధికారి : శ్రీ పి. వెంకటేశం.

అనంతపురం

అధ్యక్షుడు : శ్రీ పి. వెంకటనారాయణ. ఉపాధ్యక్షులు: శ్రీ వై. పుల్లారెడ్డి. శ్రీ మేడా రామయ్య, శ్రీ బి. గోపాలకృష్ణ. కార్యదర్శులు : శ్రీయుతులు జి. ఎన్. సూర్యనారాయణ. జి. డి. జ్వాలానయ్య. ఎన్. శివశంకర్, కోశాధికారి: శ్రీ తొన్నా వీరయ్య.

కర్నూలు

అధ్యక్షుడు : శ్రీ అబ్దుల్ రహమాన్

(మిగతా 2వ పేజీలో)

పిల్లి తెచ్చిన పేచీ

రంగూన్, అక్టోబరు 22—ఇక్కడ ఒక న్యాయస్థానంలో, సంచిలో మంచి బయటకు వదలివేయబడిన పిల్లివల్ల, పత్రికా రచన స్థాయిపై వాగ్వివాదం చెలరేగింది.

పిల్లి తనదంటే తనది అని ఇరువురు కోర్టుకు ఫిర్యాదుచేశారు. వారి వివాదం తీర్చడానికి ముగ్గురు న్యాయమూర్తులు ఒక ఉపాయం ఆలోచించారు. పిల్లిని సంచిలో పెట్టి కోర్టులో వదలివేసేట్టు చేశారు. అది తన నిజమైన యజమానిని గుర్తించి అతని వద్దకు వెడుతుందని న్యాయమూర్తుల ఊహ.

కాని పిల్లి సంచి నుంచి బయటపడగానే భయంతో పారిపోయింది. అక్కడ చేరినవారు గొల్లున నవ్వారు. ఈ మొత్తం సంఘటనను బర్మా పత్రికలు వర్ణించి వ్రాశాయి. అయితే ఈ విధంగా వ్రాసినందుకు ప్రభుత్వ న్యాయవాది ఒకరికి కోపం వచ్చింది.

ఇటీవల ఒక సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ, పత్రికలు ఈ సంఘటనను వ్రాసి వుండవలసింది కాదని. ఈ విధంగా వ్రాయడం వల్ల న్యాయమూర్తులకు చిన్నతనంగా వుంటుందని ఆయన అన్నారు.

ఈయన చేసిన వ్యాఖ్య. ప్రభుత్వ యాజమాన్యంలో వున్న ఆంగ్ల పత్రిక వర్కింగ్ పీపుల్స్ డైలీ ఆగ్రహానికి గురయింది. "న్యాయమూర్తులు. అ మాటకు వస్తే ప్రభుత్వోద్యోగులు, పౌరులకు అనుకూలమైన వార్తలు మాత్రమే పత్రికలు వ్రాయాలా ?" అని ఆ పత్రిక సంపాదకీయంలో ప్రశ్నించింది.

"బాధ్యతారహితమైన చర్యలు. తప్పు చర్యలు చేయకపోతే వ్యతిరేకమైన వార్తలే వుండవుకదా !" అని ఆ పత్రిక స్పష్టంచేసింది.

రాష్ట్రంలో మిగిలిపోయిన పదేళ్ళనాటి చిన్నతరహా నీటి వనర్ల నిర్మాణం

రెండున్నరసంవత్సరాలలో పూర్తిచేయగలమని మంత్రి శ్రీ వెంకటరెడ్డి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 22— పదేళ్ళ క్రితం చేపట్టబడినా నేటికి అసంపూర్తిగా మిగిలివున్న చిన్న తరహా నీటి వనరుల పని రెండు సంవత్సరాలలో పూర్తిచేయడం జరుగుతుందని చిన్న తరహా నీటి వనరుల శాఖ మంత్రి శ్రీ అనెం వెంకటరెడ్డి నేడు ఇక్కడ ప్రకటించారు.

ఈ పనులన్ని పూర్తిఅయినవాడు అదనంగా మూడు లక్షల ఎకరాల భూమి సాగుదలకు రాగలదని మంత్రి ఒక పత్రికా గోష్ఠిలో పేర్కొన్నారు.

సుమారు 11 కోట్ల రూపాయలు వ్యయం కాగల మొత్తం 1700పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయని. వీటిలో ఆరు కోట్ల 80 లక్షల వ్యయం మేరకు కొన్ని పనుల ప్రణాళిక నిధులతో పూర్తి చేయాలని సంకల్పించామని ఆయన చెప్పాడు.

మిగతా పథకాలను పట్టాత్ర పథకం క్రింద లభించే అదనపు నిధులతో పూర్తి చేస్తారు.

ఈ ఏడాది మామూలు రాష్ట్ర బడ్జెట్‌లో చిన్న తరహా నీటి వనరులకు 215 లక్షలు కేటాయించారు. దానితో వివిధ కార్యక్రమాల సర్వే కొరకు, భూ జలాల పరిశోధనకు, డ్రిల్లింగ్ కార్యక్రమాలకు కేటాయింపులు తీసివేస్తే చిన్న తరహా నీటివనరులకు 130 లక్షలే మిగలనున్నవని మంత్రి పేర్కొన్నారు.

ఈ మొత్తంనుంచి గతఏప్రిల్. జూలై మాసాల మధ్య 63 లక్షల వ్యయంతో కొన్ని పనులు పూర్తిచేసి 40 వేల యకరాలు సాగునకు యోగ్యం చేయబడ్డ జరిగింది.

అయితే బడవ పంచవర్ష ప్రణాళిక కాలంలో చిన్నతరహా నీటివనరులకు అధిక ప్రాధాన్యత ను ఇచ్చి మొత్తం బదేళ్ళ కాలంలో 40 కోట్ల రూపాయలు-ఈపద్దుపై ఖర్చుచేయనున్నారు.

ఈ దనంలో ప్రణాళిక కేటాయింపుకు 16 కోట్లు సాలీనా నాలుగు కోట్ల వంతున జరిగే అదనపు కేటాయింపు 20 కోట్లు రాయలసీమ జిల్లాలు మహబూబ్‌నగర్‌కు ప్రత్యేకంగా కేటాయించబడే ఆరు కోట్లు వున్నవని మంత్రి శ్రీ వెంకటరెడ్డి తెలిపారు. శ్రీకాకుళం, చిత్తూరు, కడప, నెల్లూరు జిల్లాలలో మిగిలిపోయిన వనులను ఆత్యవసర ప్రాతిపదికపై ప్రత్యేక నిధులనుంచి పూర్తి చేసేందుకు చురుకుగా చర్యలు గైకొంటున్నామని కూడా మంత్రి చెప్పారు.

2.95 లక్షలవిలువైన ఆహారధాన్యాల పట్టివేత

రాష్ట్రంలో నిఘా శాఖ జరిపిన దాడులలో

హైదరాబాద్, అక్టోబరు 22—విజిలెన్స్ శాఖ అధికారులు నిన్న చిత్తూరు పట్టణంలో రెండు దుకాణాలపై దాడిచేసి 2 95 లక్షల విలువైన ఆహార ధాన్యాలను ఎట్టుకున్నట్టు నే డిక్కడ వెలువడిన అధికార ప్రకటనను బట్టి తెలుస్తున్నది.

షాపు యజమానులతో సహా నలుగురిని అరెస్టు చేశారు.

స్వాధీనం చేసుకున్న సరకులో 870 క్వింటాళ్ళ బియ్యం, 380 క్వింటాళ్ళ నూకలు వున్నాయి.

అధికారులు నగరంలో నిన్న వి నరసింగరావు అనే కిరాణా వర్తకుని అరెస్టు చేసి, 53 క్వింటాళ్ళ బియ్యం స్వాధీనం చేసుకున్నారు. ఈ సరకు విలువ 12 వేల రూపాయలు.

పాకిస్తాన్ మంత్రివర్గ పునర్నిర్మాణం

న్యూఢిల్లీ, అక్టోబరు 22 — పాకిస్తాన్ అధ్యక్షుడు జుల్ఫికర్ ఆలీ భుట్టో నేడు తన మంత్రి వర్గాన్ని పునర్నిర్మించారు ఆయన రక్షణ, దేశీయవ్యవహారాల శాఖలను తన అధీనంలోనే వుంచుకొన్నారు.

నలుగురు మంది మంత్రులచేత, తొమ్మిదిమంది సహాయ మంత్రులచేత ప్రెసిడెంట్ హౌజ్ ఇలాహి కరాచీలో ప్రమాణ స్వీకారం చేయించారు.

ఎన్నికలవ్యయంపై ఆర్డినెన్సు

ఎనిమిది మంది కాంగ్రెసు ఎం. పి.ల సమర్థన

న్యూఢిల్లీ, అక్టోబర్ 22— అభ్యర్థిని నిలబెట్టిన పార్టీ కయ్యే వ్యయాన్ని అభ్యర్థి ఎన్నికల ఖర్చుగా ఎరిగజేంద కూడదని పేర్కొంటూ 1971 లో బి.రాజగోపాలరావు, ఎన్. జి. రంగాల మధ్య జరిగిన కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఎన్నికల వ్యయంపై విధించిన ఆర్డినెన్సును విమర్శించే వారి దృష్టికి తీసుకొనివస్తూ ఎనిమిది మంది కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు, ఒక మాజీ కేంద్ర మంత్రి ఒక ప్రకటన చేశారు.

"ఇదే అభిప్రాయాన్ని సుప్రీం కోర్టు అంతకుముందు అనేక తీర్పులలో వెల్లడించింది ఒక్క కన్వర్‌లాల్ గుప్తా కేసులోనే సుప్రీం కోర్టు తన అభిప్రాయాన్ని మార్చుకున్నది" అని వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఆర్డినెన్సు కేవలం పార్లమెంటు ఉద్దేశ్యాన్ని పునరుద్ఘాటిస్తున్నది అని వారు అన్నారు.

శ్రీ ముతులు గుల్జారీలాల్ నందా, హెచ్. కె ఎల్. భగత్, ఎస్. ఆర్. మీర్ధా, యశ్‌పాల్ కపూర్, విక్రం మహాజన్, బి. ఆర్ భగత్ డాక్టర్ సయీద్ మహమ్మద్. జై సుఖలాల్ హాథీ ఈ ప్రకటనపై సంతకాలు చేశారు.

ఈ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చేవరకు, రాజకీయపార్టీల ఖర్చును, అభ్యర్థి ఎన్నికల ఖర్చులో కలవకపోవడం అన్నది అందరూ అంగీకరించి విధానంగా కొనసాగుతూ వచ్చి దని వారు పేర్కొన్నారు.

అభ్యర్థి ఎన్నికల వ్యయాన్ని లెక్కకట్టేటప్పుడు రాజకీయపార్టీలు లేదా ఇతరుల ఖర్చును పరిగణనలోనికి తీసుకోరాన్న అభిప్రాయంతోటే 1971 లో పార్లమెంటుకు జరిగిన ఎన్నికలలోను 1972 74 లో అసెంబ్లీలకు జరిగిన ఎన్నికలలోను, అభ్యర్థులు పోటీ చేశారని వారు అన్నారు

ఎన్నికల వ్యయానికి నిర్దేశించిన పరిమితి మించి ఖర్చుపెట్టారన్న ప్రాతిపదికపైననే పెక్కు కేసులలో అవినీతి ఆరోపణలు చేయడం జరిగిందని. సుప్రీంకోర్టు ఇచ్చిన కొత్త నిర్వచనం ప్రకారం అభియోగాలు ఎవరిపైన అయితే చేయడం జరిగిందో వారు తాము చేయని తప్పుకు శిక్ష అనుభవించవలసివస్తుందని వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఉమాశంకర్ జోషీ విమర్శ

భావనగర్, అక్టోబర్ 22— ఎన్నికల వ్యయంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై రాష్ట్రపతి ఆర్డినెన్సువల్ల ఎన్నికలలో ధనానికి ఎక్కువ ప్రాధాన్యత లభించగలదని రాజ్యసభ సభ్యుడు శ్రీ ఉమాశంకర్ జోషీ విమర్శించారు.

"ప్రధానిని కాపాడే చర్య"

బొంబాయి, అక్టోబరు 22— ఎన్నికల వివాదాల నుంచి ప్రధానిని కాపాడడానికే ఎన్నికల వ్యయంపై రాష్ట్రపతి ఆర్డినెన్సు ఉద్దేశించబడిందని జనసంఘం అధ్యక్షుడు శ్రీ ఎల్. కె. అద్వానీ విమర్శించారు

ఎన్నికల కమిషన్ నిర్వహణ పరిశీలనాధికారం : శ్రీ బసు సూచన

మద్రాసు, అక్టోబర్ 22— ఎన్నికల వుందని ఆయన విమర్శించి. ఈ ఎద్దతి కమిషన్ ఆర్థిక విషయాలను తనిఖీ, అజమాయిషీచేసే అధికారాలు పబ్లిక్ అకౌంట్సు కమిటీకి ఉండాలని రాజ్యసభ పబ్లిక్ అకౌంట్సు కమిటీ చైర్మన్ శ్రీ జ్యోతి ర్మయబసు నేడు సూచించారు

ఇక్కడ సిఐఎ అధ్యక్షుల సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన ఈ సూచన చేశారు ఎన్నికల కమిషన్ ఎన్నికల సమయంలో చేసేపని విధానం స్వేచ్ఛగాను న్యాయంగాను ఎన్నికలు ఎరగడానికి సాధారణ పరిస్థితి నిలబెట్టడంలో అది సాధించిన విజయాలు. మధ్యంతర ఎన్నికలు. ఉప ఎన్నికలు జరపడానికి దాని నిర్ణయాలు, ప్రజాస్వామిక ప్రభుత్వ సూత్రాలను నిలబెట్టడానికి సంబంధించి దాని కార్యక్రమాలు వివరంగా. పూర్తిగా పరిశీలించవలసివుందని అయన చెప్పాడు.

ఎన్నికలలో పాల్గొనేవారు విమానం, ఇతర వాహనాలవంటి అధికార యంత్రాంగాన్ని ఉపయోగించడంపై కూడా కమిటీ పూర్తిగా పరిశీలన జరపాలని శ్రీ బసు చెప్పారు

రేడియో, టెలివిజన్, తలనచిత్రాల విభాగం, ప్రచార శాఖవంటి ప్రచార సాధనాలను కంట్రోలుజేసే ప్రభుత్వ సంస్థల, సంఘాల ఎన్ని విధానాన్ని కూడా కమిటీ పరిశీలించడం అవసరమని ఆయన అన్నారు.

కేంద్ర బడ్జెట్, కాగితంపై బడ్జెట్‌గా చెప్పారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రెండింటికి సంబంధించిన పరకాల పరిశీలనను కమిటీ చైర్మన్లు, కేంద్ర, రాష్ట్ర అకౌంట్సు కమిటీల సంయుక్త సమావేశాలు అప్పుడప్పుడూ జరపాలని శ్రీ బసు సూచించారు

తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం కరుణానిధి మాట్లాడుతూ, పరిపాలనలో ప్రతి లోపాన్ని పబ్లిక్ అకౌంట్సు కమిటీ అనుమానంతో చూడకూడదని చెప్పారు.

రెండురోజులపాటు జరిగే ఈ సమావేశానికి శ్రీ కరుణానిధి ప్రారంభోత్సవం చేశారు. తమిళనాడు అసెంబ్లీ స్పీకర్ శ్రీ కె. గోవిందన్ అధ్యక్షత వహించారు

శ్రీ గోవిందన్ మాట్లాడుతూ, అవసరమైతే కమిటీ ముందు హాజరుకావడానికి మంత్రులు సంకోచించకూడదని చెప్పారు

తమిళనాడు విద్యాశాఖ మంత్రి శ్రీ వి ఆర్. నెడుంచెజియన్ ప్రసంగిస్తూ ప్రతి సంవత్సరం కొత్త సభ్యులను ఎన్నుకునే బదులు, పాత కమిటీలోని మూడవ వంతు సభ్యులను వుంచితే వారి అనుభవం వృధా కాకుండా పోలేందని సూచించారు.

తమిళనాడు పబ్లిక్ అకౌంట్సు కమిటీ చైర్మన్ శ్రీ ఎం ఎ లతీఫ్ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులను స్వాగతం చెప్పారు.

కోస్తా జిల్లాలలో రెండు మినీ పేపర్ ఫ్యాక్టరీలు

హైదరాబాద్, అక్టోబరు 22 — వరిగడ్డి ప్రాతిపదికపై రాష్ట్రంలో వరి పాగావండే కోస్తా జిల్లాలలో రెండు కాగితం ఫ్యాక్టరీలను నెలకొల్పవచ్చును.

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక వ్యవస్థ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పి. వి. రామారావు నే డిక్కడ విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయం ప్రకటించారు,

గుడివాడ, బాదేవల్లిగూడెంలలో చిన్న తరహా కాగితం మిల్లులను నెలకొల్పడానికి ప్రయత్నిస్తే బొత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారని అన్నారు.

ఈ రెండు ఫ్యాక్టరీలు రోజుకు పదిటన్నుల కాగితం ఉత్పత్తి చేయగలవని శ్రీ రామారావు తెలియ జేశారు.

పత్రి చెత్త ప్రాతిపదికపై కాగితం మిల్లులను హైదరాబాద్‌లో నెలకొల్పే విషయమై తమ సంస్థ సలహాలను ఇట్టల మిల్లు యజమాని ఒకరు కోరారని అయితె మిల్లుకు తగినంత నీరు లభించగలదన్న హామీ ఇవ్వలేకపోయినట్టు ఆయన తెలియజేశారు

"లైన్స్ లైట్" పత్రికకు అంతర్జాతీయ అవార్డు

హైదరాబాద్, అక్టోబరు 22— ఆంధ్రప్రదేశ్ ఫొటో గ్రాఫర్ల సమాఖ్య నిర్వహిస్తున్న త్రైమాస పత్రిక "లైన్స్ లైట్"కు ఈ ఏడాది. నార్లవ ఏడాది కూడా అంతర్జాతీయ బహుమతి లభించింది

ఈ నెల 16 వ తేదీన చికాగోలో జరిగిన వార్షిక ఫొటోగ్రాఫిక్ సదస్సులో ఈ బహుమతి ప్రకటించారు. ఈ పత్రికకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. భగవాన్‌దాస్ అధ్యక్షుడు. ఆయన సమాఖ్య అధ్యక్షుడు కూడా

హైదరాబాద్ సమీపంలో కొత్త ఇండస్ట్రియల్ ఎస్టేట్

హైదరాబాద్ అక్టోబరు 22 — ఆంధ్రప్రదేశ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చరల్ కార్పొరేషన్‌కు చెందిన స్వయంసాధి పారిశ్రామికవాడకు ఇక్కడికి సమీపంలోని కట్టెడాన్‌లో వచ్చే శుక్రవారం ప్రారంభోత్సవం జరుగుతుంది.

కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ వి పి. రామారావు ఈ విషయాన్ని నే డిక్కడ పత్రికలవారికి తెలియజేశారు.

ఇటువంటి పారిశ్రామికవాడ రాష్ట్రంలో ఇదే మొదటిది ఇంకా 30 పారిశ్రామిక వాడలను కార్పొరేషన్ తొలుతగా ప్రారంభించనున్నది

ఇప్పుడు ఏర్పాటుచేయనున్న మొదటి పారిశ్రామికవాడ విస్తీర్ణం 80 హెక్టార్లు దీనిలో 480 యూనిట్లకు అవకాశం వుంటుంది. వీటిలో మరమగ్గాలు. మందుల ఉత్పత్తివంటి యూనిట్లు కూడా వుంటాయి

65 లక్షల రూపాయల వ్యయంతో నెలకొల్పనున్న ఈ పారిశ్రామికవాడలో విద్యుచ్ఛక్తి. నీరు, రోడ్ల సౌకర్యాలు కలుగజేశారు.

కార్పొరేషన్ ప్రస్తుతం 44 పారిశ్రామికవాడలను. 11 పారిశ్రామికాభివృద్ధి ప్రాంతాలను నిర్వహిస్తున్నది. వచ్చే ఏడాది అఖరునాటికి మరి 52 పారిశ్రామికవాడలు అయిదు పారిశ్రామికాభివృద్ధి ప్రాంతాలు ఏర్పాటుచేస్తారని శ్రీ రామారావు చెప్పారు

కొత్త పారిశ్రామిక వాడలలో పారిశ్రామిక వేత్తలు పరిశ్రమలు నెలకొల్పడానికి పదికోట్ల రూపాయల పెట్టుబడులు వెచ్చిస్తారని. వీటిలో పదివేల మందికి ఉపాధి లభిస్తుందని ఆయన చెప్పారు.

భారత హెవీ ఎలక్ట్రికల్స్‌కు భూముల సేకరణ

రాష్ట్ర ఇన్‌ఫ్రాస్ట్రక్చరల్ కార్పొరేషన్ ప్రభుత్వ రంగంలోని భారత హెవీ ఎలక్ట్రికల్స్‌కు పరిశోధన. అభివృద్ధి కేంద్రం ఏర్పాటు చేసుకునే నిమిత్తం భూములు సేకరిస్తున్నదని కూడా శ్రీ రామారావు చెప్పారు

దీనికోసం ఇప్పటికే 30 హెక్టార్లు సేకరించామని, ఈ పథకం బాలనగర్ ఇండస్ట్రియల్ ఎస్టేట్‌వద్ద నెలకొల్పుతారని ఆయన వివరించారు. దీనికి పదికోట్ల రూపాయలు ఖర్చవుతుంది. ఎంట్రాన్సిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ సంస్థ సమీపంలో రెండు కోట్ల రూపాయల ఖర్చుతో సర్వీస్ స్టేషన్ నెలకొల్పనున్నట్టు తెలిపారు.

భూమి తనఖా బ్యాంకుల బుణ సదుపాయాలు

రాష్ట్రంలో మూడు ప్రాంతీయ సమావేశాలు ఏర్పాటు చేయనున్నట్టు రత్నసభాపతి వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు అక్టోబరు 22—రాష్ట్రంలో బుణాల ఎంపికికి 15కోట్లు కేటాయించగా ఇప్పటికి నాలుగు కోట్లు మాత్రం పంపిణీ చేయడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకు ఇన్‌ఛార్జి శ్రీ బి. రత్నసభాపతి నే డిక్కడ పత్రికలవారికి చెప్పారు.

ఇకముందు మొత్తం ధనంలో 75 శాతం ఎక్కువ వర్గాలకు. చిన్న రైతులకు కేటాయించడానికి నిశ్చయించినట్టు ఆయన చెప్పారు. వ్యవసాయాధార పరిశ్రమలు, పశు పెంపకం, మత్స్య పరిశ్రమల అభివృద్ధికి దీర్ఘకాలిక బుణాలు యివ్వాలని సంకల్పించినట్టు ఆయన చెప్పారు

తమిళనాడులో పెద్ద పథకాలు అమలు జరిపినందున, తాము రిజిస్ట్రారు శ్రీ లక్ష్మీ రెడ్డితో కలిసి ఆ రాష్ట్రంలో పర్యటించినట్టు శ్రీ రత్నసభాపతి తెలిపారు

బుణ దరఖాస్తులను అవి వచ్చిన 28 రోజులలోగా తేల్చివేయాలని ఆయన అన్నారు. బుణాల పంపిణీకు, చెల్లింపులను సరళంచేసేందుకు అవరోధాలను తొలగించే లక్ష్యంతో తిరుపతిలో రాయలసీమ ప్రాంతీయ సమావేశాన్ని ఏర్పాటుచేయనున్నట్టు ఆయన చెప్పారు నవంబరు 15 న జరిగే ఈ సమావేశంలో నెల్లూరు, ప్రకాశం జిల్లాలుకూడా పాల్గొంటాయి.

కోస్తా జిల్లాల సమావేశం నవంబరు 19 న విశాఖపట్టణంలోను, తెలంగాణా ప్రాంతీయ సమావేశం వరంగల్‌లో 25 వ తేదీన జరపాలని తాత్కాలికంగా నిశ్చయించినట్టు శ్రీ రత్నసభాపతి చెప్పారు.

కృష్ణాజిల్లాలో తక్కెర ఫ్యాక్టరీలో వాటాలు ఆసుకునేందుకు 70 లక్షల రూపాయలు ఎంబాడు అయ్యాయని శ్రీ రత్నసభాపతి చెప్పారు

భూమి తనఖా బ్యాంకులలో పనిచేసే అధికారులు ధనం దుర్వినియోగంచేసిన పక్షంలో వారిపై కఠిన చర్యలు గైకొనడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

వ్యవసాయ శాఖ అధికారుల సమావేశం

నెల్లూరు జిల్లా, రాయలసీమ ప్రాంతంలోని వ్యవసాయ శాఖ అధికారుల సమావేశం మొన్న ఇక్కడ జరిగింది. వ్యవసాయ శాఖ డైరెక్టర్ వీరరాఘవన్ అధ్యక్షతవహించారు.

జిల్లా కలెక్టర్ శ్రీ కోసలరాం, శ్రీ రమణారావు, శ్రీ అన్సారీబేగ్ ప్రభృతులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

ఖరీఫ్ పంట పరిస్థితిని ఈ సమావేశంలో సమీక్షించారు.

ఇటీవల వర్షాలు కురిసినందువల్ల కర్నూలు అనంతపురం జిల్లాలలో 8000 హెక్టార్లలో పని చేయడం జరుగుతుంది.

నెల్లూరు ప్రాంతంలో 15000 హెక్టార్లలో పనేందుకు 70 టన్నుల హైబ్రిడ్ జొన్న విత్తనాలను పంచిపెట్టినట్టు తెలియచేశారు.

రత్నగిరి, అక్టోబర్ 22—వెంటనే వచ్చిన రోగాన్ని పరిధిలో వారి ఆస్తులను స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని రత్నగిరి స్మగ్లర్లకు అధికారులు హెచ్చరికలు చేశారు.

ఉస్మానియాలో కత్తిపోట్ల సంఘటనలు: మరి నలుగురి అరెస్టు

హైదరాబాద్, అక్టోబరు 22 — ఉస్మానియా విశ్వవిద్యాలయం లో జరిగిన కత్తిపోట్ల సంఘటన సందర్భంలో నగర పోలీసులు నేడు మరొక నలుగురు వ్యక్తులను నిర్బంధించారని తెలిసింది.

ఈ నలుగురు విద్యార్థులుకాదు. నిన్న జరిగిన సంఘటనలలో విద్యార్థులనే కాక కొందరు బయటవారికి సంబంధం వున్నదని భావిస్తున్నారు.

పొన్నూరులో దొంగవంద రూపాయల నోట్లు: ముగ్గురి అరెస్టు

పెడ్రోలు అక్టోబరు 22—పొన్నూరు పట్టణంలోను ఎరిసర ప్రదేశాలలోను దొంగ వంద రూపాయల కరెన్సీ నోట్లను మార్చడాని ప్రయత్నిస్తుందరని వాటిని దగ్గరి పుంచుకున్నారనిఆరోపణలపై ముగ్గురిని పోలీసులు నిన్న అరెస్టుచేశారు

అరెస్టు అయినవారిపద్దనుంచి ఆ మాదిరి ఎనిమిది కరెన్సీ నోట్లను స్వాధీనంచేసుకున్నట్టు పోలీసు అధికారులు చెప్పారు

ఎట్ బ్యాంకి స్థానిక శాఖ అధికారులు ఒక వంద రూపాయల కరెన్సీ నోటు బ్యాంకికి వచ్చినట్టు ఇటీవల కనుగొన్నారు. దానిపై ఈ అరెస్టులు జరిగాయి

అరెస్టు అయిన ముగురిని పోలీసులు నేడు పొన్నూరు జుడిషియల్ సెకండ్‌క్లాస్ మేజిస్ట్రేట్ కోర

1974 అక్టోబర్ 23 బుధవారం	1974 అక్టోబర్ 24 గురువారం
శ్రీ ఆనంద నామ సంవత్సర ఆశ్వయుజ శు॥ అష్టమి: రా॥ 8-05 ఉత్తరాషాఢ: సా॥ 4-24 వర్జ్యం: రా॥ 8-49 నుంచి 10-35 వరకు	శ్రీ ఆనంద నామ సంవత్సర ఆశ్వయుజ శు॥ నవమి: రా॥ 10-08 శ్రావణం.సా॥ 6-56 వర్జ్యం. రా॥ 11-22 నుంచి 1 08 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

ఆత్మవంచన

సుదీర్ఘంగా చర్చించి, సహేతుకమైన నిర్ణయాలు చేయడమే ప్రజాస్వామ్య మని ప్రసిద్ధ బ్రిటిష్ పార్లమెంటేరియన్ బాగ్‌హాట్ నిర్వచించాడు.

"నీవు చెప్పేదానితో నేను ఏకీభవించక పోకచ్చు. కాని, నీ అభిప్రాయాన్ని వెలిబుచ్చడానికి నీకు వున్న హక్కుకోసం నా ప్రాణాన్ని ఒడ్డిఅయినా పోరాడుతాను" అన్నది ప్రజాస్వామ్యానికి జీవనాడి అయిన మరొకసూక్తి.

కాని, ప్రస్తుతం మనదేశంలో ఈ మహత్తర సూక్తులకు విరుద్ధంగానే జరుగుతున్నది. ఒకరు చెప్పేది వినే ఓరిమి, ఓపిక రెండవ వారికి వుండడం లేదు. వారితో ఏకీభవించక పోయినా, ఎదుటివారి వాదాన్ని వినాలనేఆసక్తి, వారి అభిప్రాయాన్ని గౌరవించాలనే సంస్కారం క్రమక్రమంగా సన్నగిల్లిపోతున్నాయి. ప్రజాస్వామ్యాన్ని మన రాజకీయ వ్యవస్థకు పునాదిగా పెట్టుకున్న మనకు ఇది ఉజ్వల భవిష్యత్తును సూచించదు.

ఈ అసహన వైఖరి విద్యావిహీనులలో పెరిగితే, అది వేరే విషయం. ఏ బాధ్యత లేని వ్యక్తులలో పెరిగినా, పెద్దగా ఆందోళనచెంద నక్కర లేదు. మన పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మలైన శాసనసభలలోనే ఈ పోకడలు పెచ్చరిల్లడం శోచనీయం.

రాష్ట్ర శాసనసభలలో సభ్యులు పరస్పరం అసభ్యపదజాలంతో దూషించుకొనడం, దౌర్జన్యాలకు దిగడం, శాసన సభాపతిని అగౌరవపరచడం ఇటీవల సర్వసాధారణమైపోయింది అయితే మొన్న కేరళ అసెంబ్లీలో సభ్యులు పాదరక్షల ప్రయోగంచేసుకొనడం ఈ అవాంఛనీయ సంఘటనలకు పరాకాష్ఠ. సభా కార్యక్రమం జరగకుండా చేయాలని ప్రతిపక్షాల సభ్యులు ఎన్నో ఆటంకాలు కల్పించారు ఈ విషయంలో అటు ప్రభుత్వ పక్షం, ఇటు ప్రతిపక్షం కూడా కేవలం ప్రతికోసమే ప్రాకులాడడం జరిగింది.

కేరళ అసెంబ్లీలో ఈ దౌర్జన్య సంఘటనలు అంతటితో ఆగలేదు. నవంబర్ 29 వ తేదీ వరకు—అంటే మరి నలభై రోజులు—కొనసాగవలసిన అసెంబ్లీ సమావేశం ప్రతిపక్షాల సభ్యులు సభలోనే చేసిన సత్యాగ్రహం ఫలితంగా ఎట్టి కార్యక్రమం జరగడానికి వీలు లేక, మొన్న కాల నియతి లేకుండా వాయిదా పడింది. ప్రతిపక్ష సభ్యులు కల్పిస్తున్న గందరగోళంమధ్య ఏడు బిల్లులను కేవలం పదకొండు నిమిషాలలోనే ఆమోదిస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు.

అవినీతి ఆరోపణలు వచ్చిన అటవీ శాఖ మంత్రి రాజీనామాచేయాలని, కొందరు సభ్యులపై దౌర్జన్యాలు జరిపిన పోలీసు అధికారులపై చర్య తీసుకోవాలని కేరళ అసెంబ్లీలోని ప్రతిపక్షాలవారు వ్యక్తంచేసిన కోర్కె సమంజసమైనదే కావచ్చు. కాని, దాన్ని వారు వ్యక్తంచేయదలచిన తీరు ఇదేనా? కేరళ ముఖ్యమంత్రి చెప్పినట్టు, ఈ సమస్యలపై వారు సభలో ఒక తీర్మానాన్ని ప్రతిపాదించి వుంటే, దానిపై సమగ్రమైన చర్చ జరగడం, ఇరుపక్షాలు తమ వాదాలను వ్యక్తంచేయడం జరిగివుండేది కాదా? అలాకాక, గందరగోళాన్ని సృష్టించి, సభను వాయిదావేయిస్తే అది తాత్కాలికంగా ప్రభుత్వపక్షానికే ప్రయోజనం కాదా?

ఏమైనా, ఈ పరిణామాలు మన పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పరిపోషణకు తోడ్పడంచేయవు సరిగదా, వీటివల్ల అది ప్రజల దృష్టి అపహాస్యానకు గురికావడమే జరుగుతుంది. కేరళలోని ప్రతిపక్షాల ఆశయ మిదేనా? అదే అయితే, తమకు పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పట్ల విశ్వాసం లేదని అవి స్పష్టంగా ప్రకటించడం మంచిది. అంతేకాని, పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపట్ల విశ్వాసం వున్నట్టు నటిస్తూ, ఎన్నికలలో పాల్గొంటూ, శాసన సభలనుంచి పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడానికి ప్రయత్నించడం రోకిపంపనే కాదు, ఆత్మవంచన కూడా.

ఇండియాపట్ల అమెరికా విధానంలో మార్పు: శ్రీ కౌల్ వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబరు 21 — పాకిస్తాన్ పట్ల మొగ్గు చూపించే విధానాన్ని అమెరికా సవరిదిద్దుకొన్నదని. ఉపఖండంలో ప్రస్తుత యుద్ధ పరిస్థితులలో అలా పాకిస్తాన్‌పైపు మొగ్గు చూపడం లాగదని అమెరికా అభిప్రాయానికి వచ్చినట్టు అమెరికాలో భారతరాయబారి శ్రీ టి.ఎన్. కౌల్ నేడు ప్రకటించారు

"భారత-అమెరికాల సంబంధాలు."అన్న అంశంపై ఢిల్లీ పెలిబిజన్ సంస్థ ఏర్పాటు చేసిన ఇంటర్వ్యూలో ఇట్టి అభిప్రాయం వెల్లడించారు

పాకిస్తాన్ పట్ల అమెరికా మొగ్గు చూపుతున్నట్టు చూపబడుతున్న విధానం ఇంకా కొనసాగుతున్నదా అని ఒక విలేకరి ప్రశ్నించారు.

మొగ్గు చూపడం అన్న సమస్యను అవగాహన చేసుకొనడంపై ఆధారపడి వున్నదని శ్రీ కౌల్ అన్నారు.

విదేశాంగశాఖ మంత్రి కిసింజర్ శనివారంనాడు ఇండియాలో పర్యటనకు వచ్చిన సందర్భంగా భారతీయ నాయకులలో జరిపే చర్చలలో ఆహారధాన్యాల సమస్య ప్రస్తావనకు రాగలదా అని ఒక విలేకరి ప్రశ్నించగా, ఆహారం ప్రధానమైన సమస్యగా తాను భావించడంలేదని శ్రీ కౌల్ అన్నారు.

28వ తేదీన శ్రీ బారువా పాట్నా పయనం

న్యూఢిల్లీ, అక్టోబర్ 21— శ్రీ జయప్రకాశ్ నారాయణ్, మరికొన్ని పార్టీలు బీహార్‌లో నడుపుతున్న ఆందోళనకు వ్యతిరేకంగా దేశం మొత్తం మీద శాంతియుతమైన, ప్రజాస్వామ్య బద్ధమైన ప్రజాస్వామ్య ఉద్యమాన్ని నడపాలని కాంగ్రెసు వర్కింగ్ కమిటీ గైకొన్న నిర్ణయం మేరకు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బారువా ఈనెల 28 వ తేదీన పాట్నా వెడుతున్నట్టు ఎ. ఐ. సి. సి. ప్రతినిధి నేడిక్కడ ప్రకటించారు.

బీహార్‌లో జరుగుతున్న ఆందోళన పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి, ప్రజాస్వామ్య వ్యవస్థలలో ఎన్నుకొన్న ప్రభుత్వానికి ప్రమాదం తెచ్చిపెట్టిందని ఆ ప్రతినిధి వ్యాఖ్యానించారు.

శ్రీ బారువా పాట్నాలోవున్న కాలంలో పి.సి.సి. సభ్యులు, కాంగ్రెసు లెజిస్లేటర్లు, పార్లమెంటు సభ్యులతో సంప్రతింపులు జరుపుతారు.

ఆంధ్రప్రదేశ్‌లో విభజన ఉద్యమాలు

డాక్టర్ చెన్నారెడ్డి వివరణ

హైదరాబాద్, అక్టోబర్ 21— రాష్ట్ర విభజన కోరుతూ ఆంధ్రప్రదేశ్‌లో రెండు సార్లు ఆందోళనలు జరగడం తనకు విచారం గాని సిగ్గుపాటు గాని కలగడం లేదని ఉత్తరప్రదేశ్‌కు గవర్నర్‌గా నియమింపబడిన డాక్టర్ చెన్నారెడ్డి నేడిక్కడ పేర్కొన్నారు.

డాక్టర్ చెన్నారెడ్డి 1969లో జరిగిన ప్రత్యేక తెలంగాణా ఉద్యమానికి నాయకత్వం వహించారు. అటు తరువాత ప్రత్యేక ఆంధ్ర ఉద్యమాన్ని సమర్థించారు.

ప్రజా ఉద్యమాలవల్ల కొంతమంచి జరుగుతుందని. ప్రభుత్వం గుణపాఠం నేర్చుకొనవలసివున్నదని ఆయన అన్నారు.

ప్రజా ఉద్యమాలవల్ల వాటిలోని చెడును ప్రజలు తెలుసుకొని అలాంటి వాటినివిరమించాలని. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు వ్యక్తం చేసే వివిధ అభిప్రాయాలను అర్థం చేసికొనాలని డాక్టర్ చెన్నారెడ్డి వివరించారు.

ఆయన నేడిక్కడ ప్రెస్ రిపోర్టర్స్ గిల్డ్‌లో మాట్లాడుతూ అలా అన్నారు.

ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ఒక ప్రాంతం ప్రజలను మాత్రమే సంతృప్తి పర్చడం తగదని కూడా ఆయన పేర్కొన్నారు.

తమిళ నాటకరంగం వైభవానికు చు "నవాబ్" రాజమాణిక్యం తన 66 వ యేట అక్టోబరు 19 వ తేదీ రాత్రి తంజావూరులో కాలధర్మం చెందినట్టు మద్రాసు వార్త

అలెండీ ప్రభుత్వం పతనానికి సి.ఐ.ఎ. ధనవ్యయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 21 — చిలీలో అలెండీ ప్రభుత్వం ఇక అతి నెలలకు పతనమైపోగలదనగా మితవాద ఎతిపిక్ మైన చిలియన్ నేషనల్ పార్టీకి అమెరికా గూఢచారి సంస్థ 1973లో 20 లక్షల డాలర్లు ఇచ్చిందని న్యూయార్క్ టైమ్స్ పత్రిక విశ్వసనీయ వర్గాల సమాచారాన్ని వివరిస్తూ పేర్కొన్నది.

ఆ ఎత్రిక సమాచారం ప్రకారం ఐదేళ్లుగా మంత్రిత్వ శాఖ బట్టబయలు చేసిన పత్రంలో ఈ విషయాలన్నీ వెల్లడి అయినాయి.

గూఢచారి సంస్థకు చెందిన ఒక అధికారి అప్రతిష్టపాలు చేయడానికై విదేశాంగ మంత్రిత్వ శాఖ ఆ పత్రాన్ని బట్టబయలు చేసింది.

అమెరికా భద్రతా వ్యవహారాలపై తాను సలహాదారుగా వున్నపుడు చిలీ వ్యవహారాలలో కిసింజర్ అవలంబించిన పాత్రను గూఢచారి సంస్థ అధికారి వ్యతిరేకించాడు.

బొంబాయిలో 28 వేల లీటర్ల ఫర్నెస్ ఆయిల్ స్వాధీనం

బొంబాయి, అక్టోబర్ 21— అనుమతి లేకుండా 28 వేల లీటర్ల ఫర్నెస్ ఆయిల్‌ను రహస్య సమాచారశాఖ అధికారులు మొన్న దక్షిణ బొంబాయి కుర్లాలో స్వాధీనం చేసుకొన్నారు.

ఈ సందర్భంలో అర్జునిని అరెస్టు చేశారు.

ఒప్పందాలు ఖాతరు చేయకపోతే చర్యలు

ప్రయివేట్ పరిశ్రమలకుకార్మికమంత్రి హెచ్చరిక

హైదరాబాద్, అక్టోబర్ 21— ఒప్పందాలను ఖాతరుచేయని, మూసివేత, లాకౌట్ వంటి చర్యలకు పాల్పడే ప్రైవేట్‌రంగం పరిశ్రమల యాజమాన్యాలపట్ల రక్షణ విధానాలు ఉపయోగించనున్నట్టు రాష్ట్రకార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య హెచ్చరించారు.

ఉత్పత్తి కుంటుపడకుండా కొనసాగించడానికి, పని విలువుపడల, కార్మికులపట్ల సక్రమంగా ప్రవర్తించక పోవడంవంటి చర్యలను దృఢంగా ఎదుర్కొనడంలో ప్రభుత్వం సంకోచించబోదని ఆయన అన్నారు.

హేతుబద్ధంగా ప్రవర్తించని ప్రైవేటు పరిశ్రమలు. సమన్యలను పామరస్యంగా పరిష్కరించడంలో ఉత్పత్తి ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వంలో సహకరించడం ద్వారా పారిశ్రామిక సత్సంబంధాలను నెలకొల్పడానికి కృషి చేయగలవన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్త చేశారు.

ఓదెల గ్రామంలో మల్లికార్జునస్వామి ఆలయానికి ట్రస్టీ బోర్డు

హైదరాబాద్, అక్టోబరు 21— కరీంనగర్ జిల్లా పెద్దపల్లి తాలూకాలోని ఓదెల గ్రామంలోగల శ్రీ మల్లికార్జునస్వామి దేవాలయానికి ట్రస్టీ బోర్డును రాష్ట్రదేవాదాయ ధర్మాదాయశాఖ నియమించింది. శ్రీయుతులు జిన్న మల్లారెడ్డి, జి. రాంగోపాల్ రావు, కె. రామచంద్రారెడ్డి, బి. రాజారాం, పి.హెచ్. రాజమల్లు ట్రస్టీబోర్డులో సభ్యులు.

ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఎన్నికను, సమీపపు అరవ శేదీ నాయంత్రం మూడు గంటలకు దేవాలయం ఆవరణలో జరిగే ప్రత్యేక సమావేశంలో కరీంనగర్ దేవాదాయ శాఖ అసిస్టెంటు కమిషనర్ నిర్వహిస్తారు.

ఇండియాకు పదిలక్షల టన్నుల గోధుమ సప్లయి

ఐరోపా ఉమ్మడి మార్కెట్ సమ్మతి

బ్రస్సెల్స్, అక్టోబరు 21—ఇండియాకు పది లక్షల టన్నుల గోధుమలు సరఫరా చేసే దేనాన్ని ఐరోపా ఉమ్మడి మార్కెట్ కౌన్సిల్ సభ్య దేశాల వ్యవసాయ మంత్రులు నేడు ఆమోదించారు.

నేడిక్కడ జరిగిన సమావేశంలో ఆహార ధాన్యాల కొరత దారునుంచి ఉమ్మడి మార్కెట్ ఎత్తివేతలను కాపాడడానికి చర్యలను నిర్ణయించింది.

ఉమ్మడి మార్కెట్ చేతాంతు సాధారణంగా ఆమెరికానుంచి సరఫరా అవుతాయి.

ఇండియానుంచి అగర్‌వత్తుల ఎగుమతులు 1973—74 లో 34 శాతం పెరుగు పెరిగినట్టు బెంగుళూరు వార్త.

భారత పాకిస్తాన్ సరిహద్దు స్తంభాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 21—భారత పాకిస్తాన్‌ల మధ్య గల సరిహద్దులలో గల్లంతు అయిన సరిహద్దు గుర్తింపు స్తంభాలను భారత, పాకిస్తాన్‌లు సంయుక్తంగా వెలకొల్పుతాయి.

చెదిపోయిన స్తంభాలను బాగుచేయడం కూడా సవరించి మూడవ తేదీ నుంచి ప్రారంభమవుతుందని సరిహద్దు భద్రతా దళం వర్గాలు పేర్కొన్నాయి.

తిరుపతివెళ్ళే విమానం గంటసేపు ఆలస్యం

విజయవాడలో ఏర్పడిన అవరోధాల కారణంగా

విజయవాడ, అక్టోబర్ 21— హైదరాబాదు-మద్రాసు కారవెల్లి విమానం నేడిక్కడి నుంచి గంట ఆలస్యంగా తిరుపతి బయలుదేరి వెళ్ళింది. వాతావరణం సరిగాలేక విమానాశ్రయంలో దిగడం, అ తర్వాత బయలుదేరడంలో జరిగిన జాప్యమే ఇందుకు కారణం.

హైదరాబాద్ నుంచి విజయవాడ వస్తుండగా, సగందూరం నుంచి భారీవర్షాలు పడుతుండడంతో, ఇక్కడి విమానాశ్రయం చుట్టు అర గంట సేపు ప్రదక్షిణాలు చేసిన అనంతరం, పైలట్ శ్రీ ఎస్. ఎస్. రెడ్డి చాకచక్యంగా విమానాన్ని దింపగలిగారు.

విజయవాడ ప్రయాణికులు దిగిన అనంతరం, తిరుపతికి బయలుదేరి, రన్ వే మీద వేగం అందుకుంటుండగా, ఒక పైపు చక్రాలు ఊడిపోయాయి. పైలట్ వెంటనే యంత్రాలన్నీ నిలిపివేసి, విమానాన్ని కంట్రోల్ చేశాడు. రన్ వే చివరకు వెళ్ళి విమానం ఆగిపోయింది.

విమానాశ్రయం అధికారులు వెంటనే అగ్నిమాపక యంత్రం, అంబులెన్సుతో విమానం వద్దకు వెళ్ళగా విమానం చక్రం కింద ఏదో అడ్డుపడిందని పైలట్ వివరాలు చేశాడు. పైలట్ రెడ్డి అంబులెన్స్‌లో వెళ్ళి క్షేమంగా రన్ వేను తనిఖీచేశాడు కాని అక్కడక్కడ మోకాలు లోతువిరు తప్ప ఏమీ కనిపించలేదు.

ప్యాసింజర్లు రీచార్జి చేసుకొన్న అనంతరం విమానం 22 మంది ప్రయాణికులతో తిరుపతికి గంట ఆలస్యంగా బయలుదేరి వెళ్ళింది.

విమానం కెప్టెన్ మనకులుకోగా, ఇప్పుడు కాస్త ఏమి చెప్పగలస్థితిలోలేనని అన్నారు ఆయన బాగా కలవరపడివున్నట్టు కనిపించారు. ఇందులో తీవ్రమైన విషయ మేమీలేదని విమానాశ్రయం అధికారులు అన్నారు.

బీహారు కాంగ్రెసులో ఐకమత్యం ఆవశ్యకత

కేంద్రమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఉద్ఘాటన

పాట్నా, అక్టోబర్ 22— బీహారులో ముందెన్నడు కనీవినీ ఎరుగని వరదలవల్ల, రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో కరవు వల్ల ఉత్పన్నం అయిన సమస్యలను ఎదిరించేందుకు బీహారు కాంగ్రెసుపార్టీలో ఐకమత్యం అన్నది ఎంతో అవసరమని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ చెప్పారు.

నిన్న మధ్యాహ్నం ఢిల్లీ వెళ్ళబోయే ముందు విలేకరుల ప్రశ్నలకు సమాధానాలు చెబుతూ శ్రీ జగ్‌జీవన్‌రామ్, ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్, ఆర్థిక మంత్రి శ్రీ దరోగా ప్రసాద్‌రాయ్ తనను కలుసుకున్నారని చెప్పారు.

"ముఖ్యమంత్రిని బహిష్కరించాలి"

పాట్నా, అక్టోబర్ 22— ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్ శ్రీ జయప్రకాశ్ ఆదేశాల ప్రకారం నడచుకొంటున్నాడని. అందువల్ల శ్రీ గఫూర్‌ను వెంటనే బహిష్కరించాలని బీహారులో అనమతి కాంగ్రెసు నాయకుడు శ్రీ వీరేంద్ర కటూర్ వాండే కాంగ్రెసు అధిష్ఠాన వర్గానికి విజ్ఞప్తిచేశారు.

ముస్లింలీగ్ సవాలు

రాష్ట్ర అసెంబ్లీని రద్దుచేయాలన్న తన కోర్కెను ప్రజల మద్దతు వుందన్న శ్రీ జయప్రకాశ్ అభిప్రాయాన్ని బీహారు ముస్లింలీగ్ సవాలుచేసింది.

శ్రీ జోషీ విజ్ఞప్తి

బొంబాయి, అక్టోబర్ 22— బీహారులో ప్రజాపోరాటానికి ప్రతిగా కాంగ్రెసు ప్రారంభించతలచిన ఆందోళనకు తగిన సమాధానం చెప్పవలసిందని సోషలిస్టు నాయకుడు శ్రీ ఎస్. ఎం. జోషీ ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

డాక్టర్ ప్రైవేటు ప్రాక్టీసు రద్దు

పాట్నా, అక్టోబర్ 22—సబ్ డివిజన్ స్థాయివరకు ప్రభుత్వ డాక్టర్లు ప్రైవేటు ప్రాక్టీసు చేయడాన్ని నిషేధించవలసిందిగా

డి. సి. సి. ల జాబితా

(1 వ పేజీ తరువాయి)

ఖాన్, ఉపాధ్యక్షులు: శ్రీయుతులు వి. తిమ్మారెడ్డి, ఎస్. రామలింగయ్యశెట్టి, ఎం. ఎల్. సి. నాగన్న, కార్యదర్శులు: శ్రీయుతులు పి. రాజశేఖరరావు, టి. సి. నరసయ్య చౌదరి, డి. సి. సుబ్బన్న, కోశాధికారి: శ్రీ వి. జి. ఎల్లయ్య.

మహబూబ్‌నగర్

అధ్యక్షులు: శ్రీ కె. సుబ్రహ్మణ్యం నాయుడు, ఉపాధ్యక్షులు: శ్రీయుతులు భయ్యాం. వి. భీమయ్య, వీరన్న, కార్యదర్శులు: శ్రీయుతులు కె. వెంకటేశ్వరరావు, ఎం. జె. నారాయణ, జగదీశ్వరరెడ్డి, కోశాధికారి: ఎం. ప్రకాశ్.

హైదరాబాద్ సిటీ

అధ్యక్షులు: శ్రీ ఎస్. ఆర్. వెంకటేశం, ఉపాధ్యక్షులు: శ్రీయుతులు ఎం. దానయ్య, ఎం ఎ మజీద్, ఎ. రాములు, భాదర్ ఖాన్, కార్యదర్శులు: శ్రీయుతులు బి. ఎం. రావ్, బి. కృష్ణ, సిరాజుద్దీన్ హసన్ అన్సారి, ఎస్. యాదగిరి, కోశాధికారి: శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్.

హైదరాబాద్ జిల్లా

అధ్యక్షులు: శ్రీ పి. వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు: శ్రీయుతులు బాల్‌రాజ్ గౌడ్, లక్ష్మీకాంతరెడ్డి, పి. విశ్వనాథన్, కార్యదర్శులు: శ్రీయుతులు పర్వతప్ప కోర్వార్, దేవదాసం, ఎస్. మాధవ రెడ్డి, కోశాధికారి: శ్రీ ఎం. భోజరెడ్డి.

నిజామాబాదు

అధ్యక్షులు: శ్రీ మాధవరావు దేశపాండే, ఉపాధ్యక్షులు: శ్రీయుతులు భూమ్‌రావు, వి. ఆర్. రెడ్డి, వి ఎస్. వీరయ్య, కార్యదర్శులు: శ్రీయుతులు డి. శ్రీనివాస్, నాగనాథ్ తమ్మేపర్, అక్బార్ మొయినుద్దీన్, కోశాధికారి: శ్రీ మురళీధర్ అట్టల్.

మెదక్

అధ్యక్షులు: శ్రీ గుండం వీరయ్య, ఉపాధ్యక్షులు: శ్రీయుతులు కృష్ణమాచారి, పనికిరెడ్డి, ఎస్. నరసింగరావు, కార్యదర్శులు: శ్రీయుతులు కె. నారాయణ, జి. మల్లయ్య, ఎం. భీమరెడ్డి, కోశాధికారి: శ్రీ సిహెచ్ లింగయ్య.

కరీంనగర్

అధ్యక్షులు: శ్రీ సిహెచ్. సత్యనారాయణరావు, ఉపాధ్యక్షులు: శ్రీయుతులు ఎ. మోహన్‌రెడ్డి మైస్‌రాత్, బి. లక్ష్మీకాంతరావు, కార్యదర్శులు: శ్రీయుతులు ఎం. జగన్ మోహన్‌రావు, ఎల్ల మల్లయ్య, వెంగళ హనుమంత, కోశాధికారి: శ్రీ నిరాజుద్దీన్.

ఆదిలాబాద్

అధ్యక్షులు: శ్రీ అర్జున్‌రావు, ఉపాధ్యక్షులు: శ్రీయుతులు బాలకృష్ణారావు, కె. ఆకన్న, మణిక్‌రావు, కార్యదర్శులు: శ్రీయుతులు మసుద్ అహ్మద్, ఎస్.రామన్న, లక్ష్మిరెడ్డి, కోశాధికారి: శ్రీ రామన్‌రెడ్డి.

వరంగల్

అధ్యక్షులు: శ్రీ అబ్దుల్‌ఖాదర్, ఉపాధ్యక్షులు: జి. తిరుపతిరెడ్డి, శ్రీమతి ఎస్. విమలాదేవి, శ్రీ జి. సత్యానంద్, కార్యదర్శులు: శ్రీయుతులు ఎస్. రామారావు, వై. రట్టయ్య, జి. పత్తిరెడ్డి, కోశాధికారి: ఇ. జగన్నాథరావు.

ఖమ్మం

అధ్యక్షులు శ్రీ యాదవరావు రంగారెడ్డి, ఉపాధ్యక్షులు: శ్రీయుతులు హీరాలాల్ మోరియా, బొగ్గరపు నారాయణ, వేముల లక్ష్మీనారాయణ, కార్యదర్శులు: శ్రీయుతులు పిన్నెంటి రామమోహన్‌రావు, జక్కం సీతారామయ్య, సాంబ వెంకన్న, కోశాధికారి: వీరవల్లి నరసింహారావు.

నల్గొండ

అధ్యక్షులు: శ్రీ పి. రాజరత్నం, ఉపాధ్యక్షులు శ్రీయుతులు మహ్మద్ అబ్దుల్ లతీఫ్, ఎం. ధర్మారెడ్డి, వి. లక్ష్మీనారాయణ కార్యదర్శులు: శ్రీయుతులు పి. నరసింహారావు కె ఓంకార్, తిమ్మర లక్ష్మిరెడ్డి, కోశాధికారి: శ్రీ రాచర్ల లక్ష్మీకాంతరావు.

ఎల్. ఐ. సి. పెట్టుబడుల విధానం: కేంద్రంచే సూత్రాల నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 22— జీవిత భీమా సంస్థ పెట్టుబడులను మార్గదర్శక సూత్రాలను కేంద్ర మంత్రివర్గం ఆమోదించినట్టు తెలిసింది. నిపుణుల సంఘం సిఫారసుల ఆధారంగా ఈసూత్రాలనురూపొందించారు.

ఈ కొత్త సూత్రాలకింద జీవితభీమా సంస్థ పెట్టుబడులలో సగభాగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సెక్యూరిటీలలో సమంగా పుదుపు పెట్టవలసి వుంటుంది.

మిగతాదానిలో సగభాగం, ప్రజోపయోగకరమైన గృహనిర్మాణం, పంచినీటి సరఫరా, మురుగునీటి పారుదల పథకాలను పెట్టుబడిపెడతారు. ఇక మిగిలిన నాలుగవ వంతు తన స్వంత నిర్ణయాలపై జీవిత భీమాసంస్థ మదుపు పెట్టుకోవచ్చు.

నిపుణుల సంఘం తన నివేదికను రెండు సంవత్సరాల క్రితమే సమర్పించినదనికాని ప్రభుత్వం నిర్ణయం చేయడంలో జాప్యం జరిగింది.

"ఎల్.ఐ.సి. ప్రీమియం రేట్లు తగ్గిచే అవకాశం లేదు"

చైర్మన్ శ్రీ పూరీ స్పష్టీకరణ

బండిఫార్, అక్టోబరు 21— ప్రస్తుతం ద్రవ్యోల్బణం తీవ్రంగా వున్న దృష్ట్యా ఇప్పుడు అమలులోవున్న ఎల్.ఐ.సి. పాలసీల ప్రీమియం రేట్లను తగ్గించే అవకాశాలులేవని జీవిత భీమా సంస్థ చైర్మన్ శ్రీ కె ఆర్. పూరీ నేడు స్పష్టం చేశారు.

అయన నేడిక్కడ విలేకరులు సమావేశంలో మాట్లాడుతూ "ఏమైనప్పటికి జీవిత భీమా సంస్థ పాలసీదార్లకు బోనసు, బుదాలు ఇతోధికంగా ఇవ్వగలదని అన్నారు.

ప్రస్తుతం అమలులోవున్న రేటు ఎండోమెంట్ పాలసీక్రింద వెయ్యి రూపాయలకు భీమాచేస్తే నూటికి 17.6 శాతం. జీవితభీమా పాలసీకింద వెయ్యి రూపాయల భీమాకు 22 శాతం అమలులో వుంది.

ఇద్దరు టికెట్ కలెక్టర్ల అరెస్టు

భోపాల్, అక్టోబర్ 22— ఒక కంట్రాక్టర్‌కు చెందిన కూలీలు రైలులో టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేయడానికి అనుమతించడమే కాకుండా వారు దిగవలసిన స్టేషన్‌లో వారిని జేసంగా గేటు వెలుపల వరకు వంపే విషయంలో వాగ్వాదంచేసి, టిక్కెట్ల "రిపండ్" డబ్బును ఎంచుకున్నారన్న ఆరోపణపై బిలాస్ పూర్-కత్ని సెక్షన్‌లో ఇద్దరు టికెట్ కలెక్టర్లను అరెస్టు చేశారు.

సుమారు 223 మంది కూలీలు బిలాస్‌పూర్ నుంచి కత్ని వరకు టిక్కెట్ లేకుండా ప్రయాణం చేశారు వారిని గేటు వెలుపల వరకు దగ్గర పుండి వదలడానికి టిక్కెట్ కలెక్టర్లు అంగీకరించారు. అయితే వారిని పట్టుకొనడానికి రైల్వే రక్షక దళం ఎదురు చూస్తున్నదన్న విషయం వారికి తెలియదు.

రైల్వే వారు కంట్రాక్టర్‌కు అయిదు వేల రూపాయల జరిమానా విధించారు.

హైదరాబాద్, అక్టోబరు 21— ఉత్తర ప్రదేశ్ గవర్నర్‌గా నియమింపబడిన డాక్టర్ చెన్నారెడ్డి నేటి రాత్రి రైలులో ఢిల్లీ వెళ్ళారు. అక్కడి నుంచి లక్నో వెళ్తారు.

ఇండియాపట్ల ఇరాన్ వైఖరిలో మార్పు

మూడు రోజుల పాటు మొన్న ఇరాన్ షా పనిచేశారు దేశంలో చేసిన పర్యటన రెండు దేశాల చరిత్రలో ఒక పైటురాయి.

ఇండియా, ఇరాన్ సత్ సంబంధాలున్న సహకారం ఈ ప్రాంతంలో ఇండియా, ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్‌లు సోవియెట్ రష్యా సహకారంతో ఒక వర్గంగాను, పాకిస్తాన్, ఇరాన్‌లు అమెరికా ప్రోత్సాహంతో వేరొక వర్గంగాను మోహరించి వున్నవని భావించేవారికి ఆశ్చర్యం కలిగించి వుంటుంది. అమెరికాపరనే పాకిస్తాన్ పట్ల ఇరాన్ మొగ్గుచూపుచున్నదన్నది వాస్తవ విషయం. భవిష్యత్తులో మన రెండు దేశాల భావి సంబంధాలు ఎలా వున్నప్పటికి, ప్రస్తుతం మన రెండు దేశాలసభ్య నెలకొని వున్న సంబంధాలు ఈ రెండు దేశాల మైత్రిని కోరుతున్నవారికి కూడా ఆశ్చర్యం కలిగించాయి.

ఇటీవలి కాలంలో దాలాహుద్దులు వచ్చాయి. పాశ్చాత్య దేశాల ప్రోత్సాహంతో జరిగిన "సియాటో", "సెంటో" మొదలైన ఒప్పందాల అవసరం తీరిపోయింది. పెట్రోలు దాగా ఉత్పత్తిచేసే ఎక్సిమానియా దేశాలు ఇప్పుడు ఇతరులను అడుక్కునేస్థితిలో లేవు. పెట్రోలుధర నాలుగింతలు

శ్రీ రాజ్‌కిశోర్

పెరగడంతో డాలర్లతో జేబులునిండిపోయిన ఈ దేశాలు ఇప్పుడు కొత్తగా పెట్టుబడులు పెట్టడానికి రంగాలకోసం అన్వేషిస్తున్నాయి. ఇప్పుడు ఇరాన్ దక్షిణాసియాలో తనలో రాజకీయ, ఆర్థిక సహకారం పొందడానికి, తనకు ప్రాంతీయ భద్రత సమకూర్చడానికి మిత్రరాజ్యాలకోసం అన్వేషిస్తున్నది. ఈ సందర్భంలో ఇండియా దాని అవసరాలను తీర్చగలదు. ఇండియాకు పెట్టుబడి పెద్దగా లేకపోయినా, అది తన సాంకేతిక సహకారాన్ని ఇరాన్‌కు ఇవ్వగలదు.

ఇండియా—ఇరాన్ సంబంధాలు సమ్మదానికి వీలులేనంతటి త్వరితంగా అభివృద్ధిచెందాయి.

1971 డిసెంబర్‌లో బంగ్లాదేశ్ సమస్యపై పాకిస్తాన్‌ను ఇరాన్ సమర్థించబూనడంతో మన రెండుదేశాల సంబంధాలు దెబ్బతిన్నాయి.

1965 నాటి యుద్ధంలో పాకిస్తాన్ విమానాలు ఇరానియన్ స్థావరాల నుంచి బయలుదేరి భారతీయ స్థావరాలపై బాంబులు వేశాయి.

అయితే, ఇవి పాత విషయాలు. ఉభయ దేశాల మధ్య వున్న అపనమ్మకం పోయి, పరస్పర గౌరవం ఏర్పడింది. ఒక్క ఆర్థిక రంగంలోనేకాక, ఇతర రంగాలలో కూడా పరస్పరం సహకారం పెంపొందించుకోవాలన్న కోర్కె ఉభయదేశాలకు జనించింది. ఎందువల్లనంటే, ఉభయ దేశాలకుఅన కీగిరి విషయంలో రాజకీయ అవగాహనకు పాదర్యటన మార్గాన్ని సుగమంచేసింది

హిందూసముద్ర ప్రాంతంలో శాంతి భద్రతల రక్షణ ఆ ప్రాంత దేశాల కర్తవ్యం కావాలని. ఈ లక్ష్య సాధనకు ఆ ప్రాంత దేశాలన్నీ పర

అమెరికానుంచి ఇండియా ఆహార ధాన్యాల ఋణం

దీర్ఘకాలిక ప్రాతిపదికపై 10 లక్షల టన్నుల మేరకు స్వీకరించగలదట

న్యూఢిల్లీ అక్టోబర్ 21— దీర్ఘకాలిక ప్రాతిపదికపై అమెరికా నుంచి ఇండియా అందు నుంచి ఏడి లక్షల టన్నుల ఆహార ధాన్యాలను ఋణంగా స్వీకరిస్తుందని ఈ ఋణం రాబోయే రెండు సంవత్సరాలలో పెరుగుతుందని వడ్డీ నిరఖంగానే వుంటుందని అధికార వర్గాల వల్ల తెలుస్తున్నది

అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, అర్జెంటీనా మున్నగు దేశాలనుంచి ఆహార ధాన్యాలను దిగుమతి చేసికొనడానికి ఇండియా ప్రయత్నాలు చేస్తున్నదని. అద్యతనదాకలో అత్యవసరాలకై నిల్వలను పెంచుకొనడానికే ఈ కొనుగోలు అవసరమని అధికార వర్గాలు పేర్కొన్నాయి.

1975 జూన్‌తో అమెరికా ప్రభుత్వానికి అంతమయ్యే ఆర్థిక సంవత్సరంలో ఇండియా ఆహారధాన్యాల నిల్వలకు సమకూరుతాయి. ఈ నెల 27 వ తేదీనుంచి నాల్గు రోజుల పాటు కీసింజర్ ఇండియాలో పర్యటన కొనసాగించినప్పుడు నాయకులలో జరిగే సంప్రతింపులలో ఇండియా ఆహార పరిస్థితి చర్చకు రావచ్చునని అనుకొంటున్నారు.

10 క్వింటాల్స్ వెండి పట్టివేత

ప్రతాప్‌ఘర్‌లో

ప్రతాప్‌ఘర్ అక్టోబర్ 21— పోలీసులు నేడిక్కడ 18 దుకాణాలు, నివాస గృహాలపై దాడులు జరిపి పది క్వింటాల్స్ వెండి వెండినగలు, 20 కిలోల బంగారు నాణాలు 20 కిలోల వెండి నాణాలు, 60 వేల నగదు స్వాధీనం చేసుకొన్నారు.

మొత్తం 20 లక్షలు విలువచేసే సరుకు పట్టుకొన్నట్టు ప్రాథమిక అంచనాలవల్ల తెలుస్తున్నది

ఒక ప్రదేశంలో బూగర్భంలో దాచి ఫోన్ తదితర సరంజామాలను కూడా పోలీసులు కనుగొన్నారు.

13 లక్షల విలువైన వజ్రాల పట్టివేత

బొంబాయి విమానాశ్రయంలో

బొంబాయి అక్టోబరు 21— గత ఆగస్టులో బొంబాయి విమానాశ్రయంలో ఒక నగల వర్తకునివద్ద అధికారులు పట్టుకున్న వజ్రాల ఖరీదు 13 లక్షలని రాబడి ఎగ్జిక్యూటివ్ అధికారులు నేడిక్కడ చెప్పారు. అయితే ఆ వర్తకుడు వాటి విలువ 2.50 లక్షలుగా గల రసీదును చూపించాడు.

ఆ వజ్రాలు జైపూర్‌లో ఒకరికోసం తీసుకువచ్చినట్టు అతడు తెలిపాడు. అతని వద్ద అప్పుడు జరిపిన సోదాలో వజ్రాలతో పాటు 6.30 లక్షల నగదు కూడా దొరికింది.

అయితే ఆ వర్తకుడు ఇచ్చిన చిరునామా ప్రకారం అతని ఆచూకీ లభించలేదని అధికారులు ఏటి ఐ విలేకరితో చెప్పారు.

కలకత్తాలో స్మగ్లర్ అరెస్టు

కలకత్తా అక్టోబర్ 21 — మహమ్మద్ జాన్సీబుల్ రాజా అనే స్మగ్లరును సెంట్రల్ కలకత్తాలో విన్న పోలీసులు మీసాకింద అరెస్టుచేశారు

సినిమా ఉద్యోగుల ఆందోళన విరమణ

మద్రాసు అక్టోబర్ 21—స్టుడియో యజమానులతో తమ వేతనాలకు సంబంధించిన వివాదాన్ని పరిష్కరించుకునే కమిటీ తమ సుహృద్భావ వాతావరణాన్ని ఏర్పరచేందుకుగాను దక్షిణ భారత సినిమా ఉద్యోగుల సమాఖ్య రెండు మాసాలుగా జరుపుతున్న ఆందోళనను విరమించుకున్నదని సమాఖ్య కార్యదర్శి శ్రీ ఎం.వి శ్రీనివాసన్ నేడు తెలియచేశారు —

ఈ ఆందోళన-ఫలితంగా పరిశ్రమ స్తంభించిపోయిందని దక్షిణ ప్రాంతంలో సినిమా నిర్మాణం దెబ్బతిన్నదని స్టుడియో యజమానులు పేర్కొంటున్నారు.

నందమూరు గ్రామంలో బందరు విద్యార్థుల సేవా శిబిరం

(ఆంధ్రజ్యోతి విలేకరి)

బందరు అక్టోబరు 21— బందరు హిందూ కాలేజి విద్యార్థులు 30 మందితో ఇక్కడికి 20 కి.మీ. దూరంలోని నందమూరు గ్రామంలో నిర్వహించ దలుచున్న "వ్యాధులు, మూఢనమ్మకాలు నిర్మూలన" శిబిరాలకు ఆర్.డి.ఓ. శ్రీ ఆర్. కోదండరామరెడ్డి ఇటీవల ప్రారంభించారు.

ప్రతి విషయానికి ప్రభుత్వంపై ఆధారపడక స్వీయావలంబనం అలవాటు చేసుకోవాలని శ్రీ కోదండరామరెడ్డి విద్యార్థులకు ఉద్బోధించారు.

కాలనీ అధ్యక్షుడు శ్రీ పిన్నింటి ఏడుకొండయ్య అధ్యక్షత వహించారు. బందరు మిల్లు బి. బి. డి. శ్రీ ఎ. జయరామరావు ఎన్. ఎస్. ఎస్. విద్యార్థి నాయకుడు శ్రీ నాగపోతురాజు ప్రసంగించారు.

అంతకుముందు ప్రాజెక్టు మేనేజర్ శ్రీ బి హెచ్. లక్ష్మణరావు శిబిరం ఉద్దేశాలను వివరించారు.

ఆంధ్ర లయోలా కళాశాల విద్యార్థుల సేవలు

విజయవాడ, అక్టోబరు 22— స్థానిక ఆంధ్ర లయోలా కళాశాల డాక్టరు సేవాదళ వలంటీర్లు కంకిపాడు ఎమితికి చెందిన వడ్డి పాలెం, గొల్లపాలెం మురికి, వ్యాధుల నిర్మూలన శిబిరాన్ని నిర్వహిస్తున్నారు.

శిబిరానికి ఎంపాయరీ ఉపన్యాసకుడు శ్రీ బి. నారాయణరావు ప్రారంభోత్సవం చేశారు.

మెడికల్ ఎంట్రెన్స్ పరీక్షలకు దరఖాస్తుల గడువు

గుంటూరు, అక్టోబరు 22— మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ మెడికల్ ఎంట్రెన్సు పరీక్షల కొరకు దరఖాస్తులు అక్టోబరు 31వ తేదీవరకు పొడిగించబడినవని తెలియజేస్తున్నారు.

దరఖాస్తు ఫారములు ప్రిన్సిపాలువద్ద నుంచి పొందవచ్చును.

ఆత్మహత్యకు ముందుగా కనుగొనే అవకాశం

న్యూఢిల్లీ, అక్టోబరు 21 — మూత్రం రక్తపరీక్షల ద్వారా ఆత్మహత్య ప్రయత్నాన్నికనుగొనవచ్చునని ఇక్కడిజరుగుతున్న శిరోరోగ్య సదస్సులో పేర్కొనబడింది

మదురై వైద్యకళాశాల ప్రొఫెసరు డాక్టర్ ఎస్ పార్వతీదేవి ఈ విషయం తెలియజేస్తూ- మానసికంగా క్రుంగిపోయి నిరాశతో బాధపడుతున్న వారిరక్తంలో సోడియం పాలు ఎక్కువగా వుంటున్నట్టు తమ కళాశాలలో- రెండు సంవత్సరాలు జరిపిన అధ్యయనంవల్ల తేలిందని చెప్పారు.

ఇలాంటి నిరాశా స్థితి నుంచే ఆత్మహత్యకు పాల్పడతారని ఇలాంటి మానసిక స్థితిలో సోడియం వుండే స్థాయిలో మార్పులు వస్తాయని అమె చెప్పారు.

భారత బంగ్లాల మధ్య స్మగ్లింగ్ నిరోధం

త్వరలో అధికారుల చర్చలు

న్యూఢిల్లి, అక్టోబర్ 21—స్మగ్లింగ్ నిరోధం, అనధికారంగా సరిహద్దులు దాటి రావడం వంటి తర్కలు నిలువు చేయడం గురించి చర్చించే సమితి త్రం ఇండో-బంగ్లా దేశాల సీనియర్ పోలీసు అధికారుల సమావేశం త్వరలో జరుగుతుందని తెలుస్తున్నది.

అయితే సమావేశం తేదీ ఇంకా నిర్ణయం కాలేదు. ఈ సమావేశంలో అస్సాం, త్రిపుర బెంగాల్, మేఘాలయ, త్రిపుర, బంగ్లాదేశ్‌ల బి.జి.బి.లు, సరిహద్దు భద్రతాదళాల డైరెక్టర్ జనరల్స్, బంగ్లాదేశ్ రేంజర్లు పాల్గొంటారని తెలుస్తున్నది.

సరిహద్దు భద్రతాదళాలు తమ బాధ్యతలకుతోడు స్మగ్లింగ్‌కు వ్యతిరేకంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటారు.

బంగ్లాదేశ్‌నుంచి చేపలు, కూరగాయలు, కోళ్ళు, గ్రుడ్లు ఇండియాకు అక్రమంగా రవాణా అవుతున్నాయి.

అదేవిధంగా ఉప్పు, బీడీలు, కిరోసిన్, అవనూనె బంగ్లాదేశ్‌కు దొంగతనంగా పోతున్నాయి.

అయితే బంగ్లా నుంచి ఇండియాకు ఆహార ధాన్యాల స్మగ్లింగ్ జరగడంలేదని భద్రతాదళం అధికారులు చెప్పారు

గత్కు బ్లాక్ మార్కెట్ కుంభకోణం

బెంగుళూరులో

బెంగుళూరు, అక్టోబరు 21— ఉక్కు అక్రమ వ్యాపారం లావాదేవీలలో పాత్ర వున్నా నాలుగు కంపెనీలను కొందరు వర్తకులను ఉక్కు, ఇనుము కంట్రోలర్ పట్టుకున్నట్టు నేడిక్కడ అధికార పూర్వకంగా ప్రకటించారు.

కంట్రోలర్ శ్రీ జి.ఎస్. శేషాద్రి యు.ఎస్.ఐ. విలేకరితో మాట్లాడుతూ, ఈ కంపెనీలు కొందరు వర్తకులు లాబూరీ పరిధి స్టాక్ యార్డులలోవున్న ఉక్కును తీసుకుపోయి, బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకున్నారని తెలిపారు.

ఈ ఘటనపై సి. బి ఐ. దర్యాప్తు జరుగుతున్నదని, తర్వాత కేసు పెట్టగలమని ఆయన చెప్పారు

తగ్గింపు ధరలకు వస్త్రాల అమ్మకం: జౌళిమిల్లుల నిర్ణయం

న్యూఢిల్లీ అక్టోబర్ 21—మాంచెస్టరుకు లోనైన జౌళి పరిశ్రమ వివిధ రకాలవస్త్రాలను ఎదిమంచి 40 శాతం వరకు తగ్గింపు ధరలతో విక్రయించేయడానికి అంగీకరించినదని వాణిజ్య మంత్రి శ్రీ డి. పి చటోపాధ్యాయ తన మంత్రిత్వ శాఖ సంప్రతింపుల సంఘం సమావేశంలో మాట్లాడుతూ తెలియజేశారు.

దక్షిణ భారతదేశంలోని నూలు ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీలు కూడా నిల్వలను రద్దుచేయబోమని వాగ్దానం చేశాయని, తమ వద్ద పేరుకుపోయిన నిల్వలలో 30 శాతం నూలును ఎగుమతి ప్రాధాన్యంగల చేనేత పరిశ్రమలకు విడుదల చేయడానికి అంగీకరించాయని మంత్రి చెప్పారు.

జౌళి మిల్లులవద్ద 250,000 చేళ్ళు, అనగా 15 కోట్ల కిలోల నూలు పేరుకుపోయివుంది

వస్త్రాల రకాలను తగ్గించడానికి కూడా జౌళి మిల్లులు అంగీకరించాయని శ్రీ చటోపాధ్యాయ తెలిపారు. ఈ మిల్లులలో ప్రస్తుతం నెయ్యి రకాల వస్త్రాలు తయారు చేస్తున్నారు.

బ్యాంకుల పరపతి అంక్షలవల్ల ఏర్పడిన సమస్యలను ఎరిశీలించే నిమిత్తం రిజర్వు బ్యాంకు చెర్మన్ టైటుల్ కమిషనర్, జౌళి ఎగుమతి ప్రతినిధుల మధ్య కొద్ది రోజులలో సమావేశం జరగనున్నట్టు కూడా మంత్రి చెప్పడంజరిగింది.

శివాజీగణేశన్ సన్మానసభవద్ద గలభా

సేలం, అక్టోబర్ 21— తమిళ చిత్ర నటుడు "శివాజీ"గణేశన్ 47వ జన్మదినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సన్మాన సభ జరిగే మీటింగులో కిన్నా ఉదయం ఇక్కడి రాష్ట్ర రిజర్వుపోలీసులతో పోలీసులు గాయపడ్డారు

టికెట్లు లేకుండా కొంతమంది సమావేశం హాలులోకి ప్రవేశించడానికి ప్రయత్నించినప్పుడు పోలీసులు లాఠీచార్జి చేశారు. గొడవలో మురికి, వ్యాధుల నిర్మూలన శిబిరాన్ని నిర్వహిస్తున్నారు.

బ్యాంకుల పరపతి విధానం

26 వ తేదీన చైర్మన్లతో శ్రీ సుబ్రహ్మణ్యం చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 21— ఎరపతి విధానం పరిశీలనకై ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఈ నెల 26 వ తేదీన ప్రభుత్వరంగం బ్యాంకుల అధిపతులతో సమావేశాన్ని ఏర్పాటుచేశారు

బ్యాంకుల చైర్మన్లతో సమావేశం జరపడం ఇదే ప్రథమం.

ఓటాలపైనగల ఆంక్షలను స్థూలంగా సమీక్షిస్తూ, రిజర్వు బ్యాంకు గవర్నర్ శ్రీ జ్ఞానాథన్ పంపిన నివేదికలో ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం సంప్రతింపులు జరిపారు.

ప్రస్తుతం అమలులోవున్న పరపతి విధానాన్ని సవరించడం సాధ్యంకాదు అనికి, ప్రత్యేక విధానాల అమలులో క్రమశిక్షణా యుతమైన నడవడి అవసరమైన ప్రస్తుత పరిస్థితి సమయంలో ఋణాలపై ఆంక్షలవల్ల ప్రయోజనాలు కన్పిస్తున్నాయి అయితే, ఉత్పత్తిని పెంచడానికి నిర్దిష్టమైన రంగాలకు సంబంధించి మార్పులు జరిగే అవకాశాలు లేకపోలేదు

చిన్నాయగూడెంలో భారీ వర్షం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నిడదవోలు, అక్టోబర్ 22—చిన్నాయగూడెం, యానపోలు చుట్టు పట్ల గ్రామాలలో గత 14వ తేదీ రాత్రి 18 సెంటీమీటర్ల (వర్షాలుగు దుక్కులపైగా) వర్షం పడడం వల్ల పరి ఎంటకు తీవ్ర నష్టం కలిగింది. పర్తినియా పొగాడు నాయుడుళ్ళు దెబ్బతిన్నాయి. కొన్ని చెరువులు పొంగి ప్రవహించడంవల్ల మెర్నగూడెం, పొంగుటూరు రోడ్డు కొట్టుకు పోయింది.

ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఎన్నికలు

ఒంగోలు, అక్టోబరు 22—మొన్న ప్రకాశం జిల్లా ఒంగోలు, చీరాల, అద్దంకి తాలూకాలను కలిపి ఒంగోలులో నెలకొల్పిన అగ్రికల్చరల్ మార్కెటు కమిటీ ఎన్నికలు జరిగాయి.

శ్రీ శ్యాంగారావు శేషయ్యనాయుడు కమిటీ చైర్మన్‌గా ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు.

శ్రీ పి వెంకటేశ్వర్లు వైస్ చైర్మన్‌గా ఎన్నికయ్యారు.

ఈ ఎన్నికలు రాజకీయాలతో తీవ్రత చెంది రెండు వర్గాలుగా న్యాయస్థానాలను చూసి, విభజనమై, ఇప్పుడు జరిగాయి.

ఊబలంకలో పొగాకుపట్టివేత

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, అక్టోబరు 22—స్థానిక సెంట్రల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు శ్రీ డి. ఆర్. కృష్ణమూర్తి, శ్రీ డి. వి. రామారావు పర్యవేక్షణలో సెంట్రల్ ఎక్సైజు ఇన్‌స్పెక్టర్లు ఇక్కడకు సమీపాన ఊబలంకలోని ఒక పొగాకు వేర్‌హౌస్ మీద మొన్న హఠాత్తుగా దాడి చేసి లక్షాలు ప్రకారం వుండవలసిన 31,238 కేజీలకుగాను 1,000 చట్టలు డ్యూటీకట్టకుండా అక్రమంగా తొలగించినట్టు కనుగొని, కేసు నమోదుచేశారు

ఇదికాక అదే వేర్‌హౌస్‌లో హుక్కాలు, నెంబర్లు లేకుండా నిల్వ వున్న 7,018 కిలోల తూకంగల 288 బొగాడు బస్తాలను కూడా స్వాధీనంచేసుకొని కేసు నమోదు చేశారు.

ఈ పొగాడు అంతటికి కేవలం డ్యూటీ విలువ లక్ష 27 వేల రూపాయలవరకు వుంటుంది.

ఈ ప్రాంతంలో ఇంత పెద్ద కేసు నమోదుకావడం ఇదే ప్రథమమని తెలుస్తున్నది.

మహావీర పద్ధంతి

రాజమండ్రి, అక్టోబరు 22—జైన మతావలంబీయులు మహావీర 2500 నిర్వాణ శతాబ్ది ఉత్సవాలను వచ్చే నెల 13 నుంచి 20 వ తేదీ వరకు నిర్వహించవలెనని ఇటీవల ఇక్కడ జరిగిన జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ, జిల్లా మండలి సంయుక్త సమావేశంలో నిర్ణయించారు.

సమావేశానికి కమిటీ ప్రెసిడెంటు, తూర్పు గోదావరి జిలా కలెక్టరు శ్రీ సి ఎస్. రింగారావు అధ్యక్షత వహించారు.

వర్తకులలో చేసే ఉత్సవాల నిర్వహణకు కమిటీని ఏర్పాటుచేశారు

సాంస్కృతిక సంస్థ

రాజమండ్రి, అక్టోబరు 22— ఇటీవల దివిశేశ్వరంలోని సర్ ఆర్థర్ కాటన్ లిటరరీ, కల్చరల్ అసోసియేషనును మూసివేస్తూ తెండింగ్ ఇంజనీరు శ్రీ ఆర్. సి. రాజు అధ్యక్షులు, శ్రీ డి వెంకస్వామి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం ఆర్. సత్యనారాయణ మూర్తి కోశాధికారిగా నూతన కార్యవర్గాన్ని ఎన్నికచేశారు.

కరీంనగరం జిల్లాలో దాళ్వావరికి ఎరువులు

37 వేల మెట్రిక్ టన్నుల కేటాయింపు

కరీంనగరం, అక్టోబరు 22— మొన్న కరీంనగరం జిల్లా స్థాయి వర్కింగ్ కమిటీ సమావేశం జిల్లాపరిషత్ హాలులో జరిగినది

రానున్న రాబీ ఎంట ఉత్పత్తి కార్యక్రమానికి జిల్లాకు అమోనియం సల్ఫేట్ నత్రజని ప్రకారం మొత్తం 37 వేల మెట్రిక్ టన్నుల నత్రజని ఎరువులను కేటాయించినట్టు సమావేశంలో తెలిపారు.

అధిక రాబడి నిచ్చే పంటలతో సహా ఆహార పంటలకోసం 75 శాతం ఎరువులు, వాణిజ్య పంటలకు 25 శాతం కేటాయించారు.

ఎరువుల పంపిణీని లెవీతో ముడిపెట్టవలెననికూడా సమావేశంలో తీర్మానించారు.

సమావేశానికి జిల్లా కలెక్టరు అధ్యక్షత వహించారు.

జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ వి. శ్రీనివాసరావు ఎం.ఎల్.ఎ. శ్రీ బద్దం ఎల్లారెడ్డి సమావేశంలో పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వరరావు

పేములవాడ దేవస్థానం ధర్మకర్తల సంఘం అధ్యక్షులుగా తిరిగి ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

వేములవాడ, అక్టోబరు 22—కరీంనగరం జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వరదేవస్థానం ధర్మకర్తల సంఘం అధ్యక్షులుగా మొన్న శ్రీ సిహెచ్. వెంకటేశ్వరరావు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

శ్రీ సిహెచ్. వెంకటేశ్వరరావు చెయిర్మన్‌గా ఎన్నికకావడం ఇది మూడవసారి.

శ్రీ కొమిరవెల్లి నారాయణను స్థానిక అధ్యక్షుగా ట్రస్టీబోర్డు ప్రభుత్వం నామినేట్ చేసినది మరొక నూతన సభ్యులు శ్రీ వి. వెంకటరెడ్డి, ఈయన సిరిసిల్ల పంచాయతీ సమితి అధ్యక్షులు.

ఈ ఇరువురు సభ్యులుకాక మిగిలిన ఎనమండుగురు సభ్యులు గతంలోకూడా ట్రస్టీబోర్డ్ సభ్యులుగా ఉన్నవారే.

సంతాపం

వేములవాడ, అక్టోబరు 22— ప్రముఖ యాదవ నాయకులు శ్రీ టి. మల్లయ్య యాదవ్ మృతికి మారుపాక యాదవ సంఘాధ్యక్షుడు శ్రీ ఎల్. నరసింహులు యాదవ్ అధ్యక్షతన మొన్న సమావేశమై తమ తీవ్రమైన సంతాపాన్ని తెలియచేశారు.

మొలలో బంగారం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, అక్టోబరు 22— మొన్న స్థానిక సెంట్రల్ ఎక్సయిజ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీయుతులు ఎస్. ఎస్ ఎస్ పంతులు, ఏ ఎల్. నరసింహారావు, ఎం. నరసింహారాజు, కె వి. ఆర్. స్వామి రోడ్డులోని ఒక మార్వాడీ ఆసామిని తనిఖీచేసి అతని మొలలో దాచిన సుమారు మూడు వేల అయిదు వందల రూపాయల విలువచేసే 120 గ్రాములు శుద్ధ బంగారాన్ని కనుగొని కేసు నమోదుచేశారు.

ఆకాశవాణి

గురువారం, అక్టోబరు 24

విజయవాడ

ఉ॥ 7-30 భక్తిపిల్మ్ సంగీతం, 8-20 అమృతలహరి వెంకటేశ్ : నాదస్వరం. మ॥ 11-15 చిత్రతరంగిణి. 12-05 బి. రామకృష్ణశాస్త్రి 1-20 చిత్రతరంగిణి. 1-30 గ్రామలక్ష్మి. సా॥ 4-30 జానపద గేయాలు. 7-15 పంటసీమలు. 7-45 లలిత సంగీతం. 8-35 యువవాణి. 9-15 శివాజీ. డాక్టరు ఎస్. ఇస్వార్ ఆంగ్ల ప్రసంగం. 9-30 అఖిల భారత నాటకం.

హైదరాబాద్ — ఎ

ఉ॥ 7-40 సూర్యోదయమారి. 7-45 అలమేలు వెంకటేశ్. మ॥ 1-10 చిత్ర సీమ. సా॥ 6-30 దేవి సప్తశతి ప్రాధాన్యం: ప్రసంగం. పి సీతారామశర్మ. 7-15 తెలుగు పరి ఎంట—ఎరువుల పాడకం పరిపాలనం. 7-45 చిత్రసీమ. 8-00 మళ్ళీ మీ పేరే ప్రసంగం: అప్పూరి రామకృష్ణారావు. 8-15 వి. విశ్వం. 10-00 రేడియో సంగీత సమ్మేళనం అవార్డ్ అలీఖాన్ ఎస్. 11-00 రేడియో సంగీత సమ్మేళనం గంగూబాయి హంగల్: గాత్రం, కృష్ణా హంగల్ గాత్ర సహకారం.

హైదరాబాద్ — బి

ఉ॥ 7-05 పి. సరస్వతి 7-30 ఫిల్మ్ గానం. 8-10 చిత్రసీమ. 9-00 కంకణాబాయి. మ॥ 2-00 ఫిల్మ్‌గానం. 2-30 మహమ్మద్ హుస్సేన్ ఖాన్. 4-50 సంగీతం: కృష్ణాకర్లే అశోక్ గంధర్వ కోథా మధుకర్. ఇందిరా నాగ్. 5-30 పి. విజయ. వి. శాంతి. 6-45 చిత్రసీమ. 6-10 ఆంగ్లంలో కార్యక్రమం. 6-40 అపకీ ఎనంద్. 7-05 భారతి ఘోష్ సితార్. 7-50 వార్తాహారి. 8-35 బృందగానం. ఖవాలి బృందగానం బందా బాకిల్. 9-00 షరాబ్ హుస్సేన్ ఖాన్.

మద్రాసు — ఎ

ఉ॥ 6-35 శ్రీకాళి గోవిందరాజన్. 7-40 చిత్రగానం. 8-00 ఎం.టి విజయలక్ష్మి ఆర్.ఎస్. గోపాలకృష్ణన్. వయోలిన్. కోయంబతూర్ ఎస్. రామస్వామి వీణగానం. మ॥ 12-02 సుందరపల్లి శ్రీనివాసన్. 12-50 టి. సూర్యకుమారి. 1-00 చిత్రగానం. 1-30 మాయావరం ఎస్ వైద్యనాథన్. సా॥ 5-10 డి విమల. 7-00 చిత్రగానం. 8-00 ఎస్ డి శ్రీధరన్. పదులిస్. 9-30 చిత్రగానం.

ఆరు నెలలుగా దొరకని కిరోసిన్

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పేమూలవాడ, అక్టోబరు 22 — కరీంనగరం జిల్లా పేములవాడ ప్రజలు కడచిన ఆరు నెలలుగా కిరోసిన్ లభించక ఇక్కట్లు పాలవుతున్నారు.

డీలర్లు కిరోసిన్‌ను తెప్పించి చౌక ధరలకు విక్రయించడానికి నిరాకరిస్తున్నారు.

లీటర్ కిరోసిన్‌ను బ్లాక్ మార్కెట్‌లో రెండు నుంచి రెండున్నర రూపాయల వరకు విక్రయిస్తున్నారు.

మెలియపుట్టి గ్రామానికి ప్రభుత్వ ఆసుపత్రి

ముఖ్యమంత్రికి యువజన సంఘం విజ్ఞప్తి

శ్రీకాకుళం, అక్టోబర్ 22— శ్రీకాకుళం జిల్లా పాతపట్నం తాలూకాలోని నవరంగపూర్ సమితికి చెందిన మెలియపుట్టి గ్రామంలో పడకలుగల గవర్నమెంటు ఆసుపత్రి ఏర్పాటుచేయాలని కోరుతూ స్థానిక యువజన సంఘం సభ్యులు గ్రామస్థుల తరఫున రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావుకు ఈ నెల 16 న ఒక మెమొరాండం పంపారు.

ముఖ్యమంత్రికి సమర్పించిన ఈ మెమొరాండంలో ప్రభుత్వ ఆసుపత్రి స్థాపన విషయంలో తాము ఇంతవరకు వివిధ ప్రభుత్వ శాఖలతో జరిపిన ఉత్తరప్రత్యుత్తరాలను, ఆయా శాఖాధిపతులు ఇచ్చిన జవాబుల గురించి ప్రస్తావించారు.

ఈ ఆసుపత్రి ఏర్పాటుకు ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకునేటట్టు చూడాలని వారు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు

పాత్యగ్రంథాలలో "ముద్రారాక్షసాలు"

తాడేపల్లిగూడెం, అక్టోబరు 22—పాఠశాల విద్యార్థులకోసం రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన పాత్యగ్రంథాలలో పెక్కు ముద్రారాక్షసాలతోపాటు తప్పునెలబట్లలోసహా ఇతర తప్పులుకూడావున్నట్టు చెప్పబడుతున్నది.

పాత్యగ్రంథాలలో ఎలాంటి తప్పొప్పుల పట్టికలు చేర్చని కారణాన వీటిని కొనుక్కొన్న ఉన్నత పాఠశాల విద్యార్థులు పెక్కు ఇబ్బందులకు లోనవుతున్నారు

తాడేపల్లిగూడెంలో భారీవర్షాలు

ఈ ప్రాంతంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల పెట్టి పొలాలకు ఎంతో ప్రమాదం చేకూరింది. అయితే వాటివల్ల ఇక్కడి పెక్కు ఎల్లవు ప్రాంతాలు జలమయమయ్యాయి. పోలీసు లైన్లు, బస్ స్టాండ్ ట్రంక్‌రోడ్డు ప్రాంతాలు వర్షపు నీటితో నిండి వున్నాయి

ఎర్ర కాలువకు వరదలు

ఉమ్మడి — పశ్చిమ గోదావరి జిల్లాలలో ప్రవహించే ఎర్రకాలువ వాగుకు ఉధృతంగా వరదలు వచ్చాయి. తాడేపల్లిగూడెం తాలూకాలోని వాడ్రేవుపల్లి పొలాలు కొట్టుకుపోయాయి. తణుకు, భీమవరం తాలూకాలలోని కొన్ని గ్రామాలలోని పొలాలు జలమయమయ్యాయి. తాడేపల్లిగూడెం తాలూకాలోని మాధవరం, జగన్నాథపురం, మారంపల్లి, నందమూరు, కోనాల, ఆరుళ్ళ మొదలైన గ్రామాలలోని పొలాలు కూడా ఈ వరదల తాకిడికి లోనైనవి. జల్లేరు వాగుకు కూడా వరదలు వచ్చినట్టు తెలియవచ్చింది.

లయన్స్‌క్లబ్ సమావేశం

స్థానిక లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు శ్రీ నెల 18న ఇక్కడి జరిగిన సమావేశంలో శ్రీ "ఉష శ్రీ" (విజయవాడ ఆలిండియా రేడియో) "మహా భారత కాలంలో మానవ జీవితం" అన్న అంశంపై ఉపన్యసించారు. సమావేశానికి లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు శ్రీ టి. మంగరాజు అధ్యక్షత వహించారు.

విశాఖ రేవులో సరకుల దించివేతకు అంతరాయం

విశాఖపట్నం, అక్టోబర్ 22— భారత ఆహార సంస్థ తమకు చెల్లించే రేట్లను పెంచేవరకు సరకు దించబడదని కార్మికులు నిర్ణయించిన ఫలితంగా శనివారం రేవులో నౌకల నుంచి సరకులను దించే కార్యక్రమం స్తంభించి పోయింది

గోధుమతో వున్న రెండు నౌకల నుంచి ఎరువులతో వచ్చిన మరొక రెండు నౌకల నుంచి సరుకులను దించడం సాధ్యపడలేదు.

వింజమూరులో మైనర్ ఇరిగేషన్ చెరువు ప్రారంభోత్సవం

వింజమూరు, అక్టోబరు 22— నెల్లూరు జిల్లా వింజమూరు గ్రామంలో ఈ నెల పదిమూడవ తేదీన జిల్లా కలెక్టర్ శ్రీ కె. ఓబయ్య 1.35 లక్షలరూపాయలవ్యయంతో నిర్మించిన మీ. తల్లు. డి. ఇరిగేషన్ చెరువుకు ప్రారంభోత్సవం చేశారు. ఈ చెరువు కింద 124 ఎకరాలు సాగు అవుతుంది.

పశ్చిమ గోదావరికి సర్కార్ జిల్లాలబోర్డు కేటాయిచిన మొత్తం

స్వల్పమని జిల్లా కాంగ్రెసు అధ్యక్షుని విమర్శ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తణుకు, అక్టోబరు 22— పశ్చిమ ప్రకాశంకంటే రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికోసం జరిగిన కేటాయింపు ఎట్లా పశ్చిమగోదావరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎన్. మృత్యుంజయరావు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ముఖ్యంగా సర్కార్ జిల్లాలో అభివృద్ధి బోర్డు ఎత్తిన గోదావరిజిల్లాలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి మూడులక్షల 21 వేల రూపాయల మొత్తాన్ని కేటాయించడం గురించి ఆయన ప్రస్తావించి, రాష్ట్ర నాయకులు పశ్చిమ గోదావరిజిల్లాలో పాలు లేనె ప్రవహిస్తున్నాయన్న ప్రచారలో వున్నారని ఆయన అన్నారు.

వాస్తవానికి ఈ జిల్లాలోని చింతలపూడి, పోలవరం తాలూకాలు, ఏలూరు, తాడేపల్లిగూడెం, భీమవరం, కొప్పూరు నర్సాపురం తాలూకాలలోని కొన్ని ప్రాంతాలు వరదలు, అనావృష్టి తాకిడులకు లోనవుతున్నాయని, ఆ ప్రాంతాలలో ఇరిగేషన్ సౌకర్యాలుకాని రోడ్డు సౌకర్యాలుకాని విద్యుచ్ఛక్తి సరైనగాని ఇంతవరకు అందుబాటులోలేవని ఆయన పేర్కొంటూ, ఇపుడు జరిగిన కేటాయింపు 'కస్నీటితుంపు'గా వున్నదని శ్రీ రావు అన్నారు.

పశ్చిమ గోదావరి జిల్లాలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నిర్దేశించిన పథకాలు కార్యక్రమాల అమలుకు నిధుల కేటాయింపు తగు విధంగా జరిగేటట్టు చూడాలని పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిడదవోలు మృత్యుంజయరావు జిల్లా కాంగ్రెస్ సభ్యులు, జిల్లా ఎరిపత్తు సభ్యులకు విజ్ఞప్తిచేశారు.

నిధుల కేటాయింపు సరిగా జరిగేటట్టు చూడాలని కోరుతూ ఒక ఏకగ్రీవ తీర్మానం చేయాలని ఆయన జిల్లా ఎరిపత్తు సభ్యులకు సూచించారు.

పంచాయతీరాజ్ శాఖలో ఉద్యోగుల ప్రమోషన్లు

గ్రామాభివృద్ధి అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 22— పంచాయతీరాజ్ శాఖలో ఇతర శాఖల నుంచి ఉద్యోగులను తీసుకువచ్చి ప్రమోట్ చేసే విధానానికి స్వస్తిచెప్పగలమని మంత్రి శ్రీ లక్ష్మణదాసు తమకు హామీ ఇచ్చారని రాష్ట్ర గ్రామాభివృద్ధి అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. అనంతరాములు విన్న ఎకటించారు

ఆంధ్ర యూనివర్శిటీ

ఈ దిగువ సుదహరించిన ఉద్యోగములకు 18-11-1974 నాటికి రిజిస్ట్రారు ఆంధ్ర యూనివర్శిటీ, వాల్తేరు వారికి చేయనట్లుగా నిర్ణీతమైన దరఖాస్తులు కోరబడు చున్నవి.

వర్గము-I : ప్రిన్సిపాలుగారికి అడ్మినిస్ట్రేటివ్ మరియు ఎకౌంట్స్ అసిస్టెంటు 1 పోస్టు

జీతము స్కేలు : రు. 350-30-500-40-700.

అర్హతలు : ఏ యూనివర్శిటీలోనైనా పోస్టు-గ్రాడ్యుయేట్ డిగ్రీయందు ప్రథమ లేక ద్వితీయ శ్రేణియందు ఉత్తీర్ణులై యుండుట.

అనుభవము : మూడు సంవత్సరముల పరిపాలనానుభవము కలిగి యుండవలెను.

కండిషన్స్ ఆఫ్ అభ్యర్థులకు } 1. విశ్వవిద్యాలయపు డిగ్రీ కోర్సులో ప్రథమ లేక ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులై యుండవలెను, లేదా పోస్టు-గ్రాడ్యుయేట్ డిగ్రీ కాంది యుండవలెను.

2. 5 సంవత్సరములు సూపరింటెండెంటుగా చేసిన అనుభవము కలిగి యుండవలెను.

వర్గము-II. అప్పర్ డివిజను క్లర్కులు : 5 ఖాళీలు.

జీతము స్కేలు : రు. 140-9-230-10-280.

అర్హతలు : డిగ్రీలో ప్రథమ లేక ద్వితీయ శ్రేణియందు ఉత్తీర్ణులగుట లేక పోస్టు-గ్రాడ్యుయేట్ డిగ్రీ కలిగియుండుట.

వర్గము-III టైపోగ్రాఫర్లు : 2 ఖాళీలు.

జీతము స్కేలు : రు. 140-9-230-10-280.

అర్హతలు : కనీస సాధారణ విద్యార్హతలు కలిగి టైపురైటింగు మరియు షార్టుహాండ్ లందు హయ్యరు పరీక్ష ఉత్తీర్ణులై యుండవలెను.

వర్గము-IV లోయర్ డివిజను క్లర్కులు . 15 ఖాళీలు.

జీతము స్కేలు : రు. 90-3-150-7-192.

అర్హతలు : యూనివర్శిటీ డిగ్రీ.

వర్గము-V పైపిస్టులు—10 ఖాళీలు.

జీతము స్కేలు రు. 90-3-150-7-192.

అర్హతలు : కనీస సాధారణ విద్యార్హత కలిగి టైపురైటింగు హయ్యరు గ్రేడు.

వర్గము-VI అటెండర్లు / సార్టర్లు— 25 ఖాళీలు.

జీతము స్కేలు రు. 70-3-100-5-130.

అర్హతలు : మెట్రిక్యులేషన్ లేదా దానికి సమానమైన పరీక్ష.

వయస్సు: 1) మొదటి వర్గము క్రింద దరఖాస్తుచేయు అభ్యర్థులు 1-7-74 నాటికి 30 సంవత్సరములు నిండనివారై యుండవలెను 2 నుండి 6వర్గముల కింద దరఖాస్తుచేయు అభ్యర్థులు 1-7-74 నాటికి 28 సంవత్సరములు నిండని వారై యుండవలెను. షెడ్యూలు కులములకు, షెడ్యూలు తెగలకు మరియు శారీరక వికలాంగులకు అయిదు సంవత్సరముల వయస్సు పొడిగింపు కలదు.

2) ఇంటర్నల్ అభ్యర్థులకు వయోపరిమితి వర్తించదు.

రిజర్వేషన్లు : షెడ్యూలు కులమునకు, షెడ్యూలు తెగలకు, శారీరక వికలాంగులకు మరియు వెనుకబడిన తరగతులకు ఉద్యోగపు రిజర్వేషన్ల చట్టం కిందనున్న నిబంధనలన్నియు పై ఉద్యోగములకు వర్తింపబడును.

గమనిక : 1) 2-8-1974 నుండి యల్.డి. క్లర్కులు, పైపిస్టు, సార్టర్లు/అటెండర్లుగా నియమించబడి కాంట్రాక్టుపద్ధతిలో పనిచేయువారు కూడా దరఖాస్తుచేసి, వారి ఉద్యోగములను క్రమబద్ధము చేయుటకు అర్హత పొందవలెను.

2) యూనివర్శిటీలో పని చేయుచున్న ఇంటర్నల్ అభ్యర్థులు, నిర్ణీత అర్హతలను కలిగియుండుటమన్న తృప్తి యున్నచో డైరెక్టు రిక్రూట్‌మెంటుకు దరఖాస్తు చేయుటకు వీరు కూడా అర్హులు.

3) ఖాళీలను భర్తీ చేయుటకుగాని, లేక చేయకుండుటకుగాని హక్కులను యూనివర్శిటీ కలిగి యున్నది.

ఈ దిగువ తెలుపబడిన రేట్ల ప్రకారము దరఖాస్తు యొక్క రిజిస్ట్రేషను ఫీజును క్రాసు చేయబడిన ఇండియన్ పోస్టల్ ఆర్డర్ ద్వారాగాని, లేక స్టేట్ బ్యాంకు-ఆఫ్ ఇండియాలో డబ్బు కట్టిన రసీదునుగాని దరఖాస్తు ఫారమునకు జతచేయవలెను.

వర్గము	1	రు. 15/-
వర్గము	2 నుండి 5	రు. 10/-
వర్గము	6	రు. 5/-

వా బైయలోని ఆంధ్ర యూనివర్శిటీ యొక్క డిప్యూటీ రిజిస్ట్రారు అయిన శ్రీ. హనుమంతరావుగారికి ఒక రూపాయి స్టేట్ బ్యాంకు డ్రాఫ్టుగాని, లేక క్రాసు చేయబడిన పోస్టల్ ఆర్డరునుగాని మీ యొక్క స్వంత చిరునామా కలిగి, రుసు పోస్టలు తపులు కలిగిన కవరునకు జతచేసి పంపి దరఖాస్తు ఫారములను పొందవచ్చును. దరఖాస్తు ఫారముతో కూడిన కవరుపై ... ... ఉద్యోగముకొరకు దరఖాస్తు" వ్రాయవలయును

ఎం గోపాలకృష్ణా రెడ్డి
రిజిస్ట్రార్

సంగ్రహ వార్తలు

జాంబియాలోని భారతీయులకు శ్రీ జట్టి విజ్ఞప్తి

లుసాకా, అక్టోబర్ 22— జాంబియా ప్రయోజనాలను, లక్ష్యాలను తమవిగా చేసుకొని ఆ దేశం అభివృద్ధికి సహకరించాలని జాంబియాలోని భారతీయులకు భారత ఉపరాష్ట్రపతి శ్రీ బి. డి. జట్టి విజ్ఞప్తి చేశారు.

జాంబియాలో శాశ్వతనివాసం ఏర్పరచుకున్నవారు, అదేశపు ప్రభుత్వం కోర్కెపై వచ్చినవారు మొత్తం 20 వేల మంది భారతీయులు వున్నారు.

పెట్రోల్ ధర తగ్గగలదట

న్యూయార్క్, అక్టోబర్ 22— 1985 నాటికి పెట్రోల్ ధర బ్యారెల్ ఒక్కింటికి ఏడు డాలర్లు తగ్గగలదని ప్రమరణ కాల ఒక అమెరికా ప్రభుత్వం నివేదిక సూచిస్తున్నట్టు 'టైమ్స్' పత్రిక వెల్లడించింది.

క్యాన్సర్‌పై యుద్ధం

ఫ్లారెన్స్ (ఇటలీ), అక్టోబర్ 22— క్యాన్సర్‌పై యుద్ధం పురోగతియవ్వక ఇక్కడ జరుగుతున్న 11 వ అంతరాతీయ క్యాన్సర్ కాంగ్రెసులో పాల్గొంటున్న డాక్టర్లు ఆశాభావం వెలిబుచ్చారు.

ఉత్తర కొరియాలో భారత ప్రతినిధివర్గం

హాంగ్‌కాంగ్, అక్టోబర్ 22—లోకసభ స్పీకర్ శ్రీ జి.ఎస్. ధిల్లాన్ నాయకత్వంలోని ఒక భారత పార్లమెంటరీ ప్రతినిధి వర్గానికి సుప్రీంపీపుల్స్ అసెంబ్లీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ వంగ్ జాంగ్ యోప్ మొన్న యోంగ్ యాంగ్‌లో స్వాగతం చెప్పారు.

ఉపగ్రహాలకు మరమ్మతులు

వాషింగ్టన్, అక్టోబరు 22— అంతరిక్షంలో ఉపగ్రహాలకు మరమ్మతులు చేయవలసినప్పుడల్లా ప్రతిసారీ ఒక కొత్త ఉపగ్రహాన్ని ప్రయోగించవలసిన అవసరం లేకుండా అంతరిక్ష పరిశోధనకు సంబంధించిన ఇంజనీర్లు ఒక కొత్త విధానాన్ని కనుగొన్నారు.

ఫెడరల్ కస్టడీలో వాటర్‌గేట్ టేపులు

వాషింగ్టన్, అక్టోబరు 22— మాజీ ప్రెసిడెంట్ నిక్సన్ వైట్‌హౌస్ టేపు రికార్డింగులను, ఇతర డాక్యుమెంట్లను ఫెడరల్ కస్టడీలోనే వుండాలని ఫెడరల్ జడ్జి రూలింగ్ ఇచ్చారు.

ఫోర్డ్-బ్రెజ్నెవ్ సమావేశంపై పది రోజులలో నిర్ణయం

—అమెరికన్ సీనియర్ ఉద్యోగి ప్రకటన

టోకనన్ (అరిజోనా), అక్టోబర్ 22— వచ్చే నెలలో ప్రెసిడెంట్ ఫోర్డ్, సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి బ్రెజ్నెవ్‌ల మధ్య సమావేశం గురించి చర్చలు జరుగుతున్నవని, ఈ విషయమై రాసున్న పది రోజులలో నిర్ణయం జరగగలదని అమెరికన్ సీనియర్ అధికారులు నిన్న చెప్పారు.

బోర్డ్, బ్రెజ్నెవ్‌ల సమావేశం పైపీరియాలోని వ్లాడివోస్టాక్ నగరంలో జరగవచ్చునని ఆయన సూచనప్రాయంగా తెలియజేశారు.

జపాన్, దక్షిణ కొరియాలలో పర్యటన సందర్భంగా ఫోర్డ్ సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు బ్రెజ్నెవ్‌ను కూడా కలుసుకొనవచ్చు.

వీరిరువురు ఏ సమస్యపైన నిర్దిష్టంగా చర్చలు జరపనప్పటికి, అమెరికా కొత్త ప్రెసిడెంట్, బ్రెజ్నెవ్‌లు కలుసుకొనడం అవసరమని భావిస్తున్నారు.

బ్రెజ్నెవ్ వచ్చే మే, జూన్ నెలలలో అమెరికా పర్యటనకు వెళ్ళినప్పుడు ఈ చర్చలు ప్రయోజనకారిగాలవని అధికార వర్గాలవారు చెబుతున్నారు.

అమెరికాలో వాణిజ్యానికి ప్రత్యేక హక్కులు ఇచ్చినందుకు ప్రతిగా యూదులను విడుదలచేయగలమని, దేశ బహిష్కృతులైన పౌరులను అమెరికా సంవగలమని సోవియెట్ యూనియన్ ఎట్టి హామీ నివ్వలేదని ప్రెసిడెంట్ ఫోర్డ్ చెప్పారు.

డెమొక్రాటిక్ సభ్యుడు జాన్సన్, విదేశాంగ మంత్రి డాక్టర్ కిసింజర్‌లు గత శుక్రవారం ఒక ప్రకటన చేస్తూ, ఇమిగ్రేషన్ సమస్య పరిష్కారమైనదని, అందువల్ల అమెరికాతో వాణిజ్యంలో సోవియెట్ యూనియన్‌కు ప్రత్యేక హక్కులు కల్పించడానికి ఉద్దేశించిన బిల్లును కాంగ్రెసు ఆమోదించాలని చెప్పారు.

డాక్టర్ కిసింజర్ పర్యటన

మాస్కో, అక్టోబర్ 22— అమెరికాతో సామరస్యసాధనలో సోవియెట్ యూనియన్ అభివృద్ధి సాధించిందని, డాక్టర్ కిసింజర్ మాస్కో వచ్చినప్పుడు దీనిపై మరింతగా చర్చలు జరగగలవని సోవియెట్ యూనియన్ నిన్న రాత్రి సూచనప్రాయంగా తెలియజేసింది.

ఇతర దేశాలతో రష్యా సహకారం

రెండు పక్షాలకు లాభదాయకంగా వుండే విధంగా ఇతర దేశాలతో ఆర్థిక సహకారానికి సోవియెట్ యూనియన్ అతురత చెందుతున్నట్టు సోవియెట్ ప్లానింగ్ కమిటీ డిప్యూటీ చైర్మన్ నికొలాయ్ ఎన్. ఇనోజెమెట్సేవ్ నిన్న ఒక పత్రికా గోష్ఠిలో చెప్పారు.

కంబోడియాలో శాంతి సాధనకు కృషి

సమితి కార్యదర్శి చొరవ తీసుకొనాలని పెక్కు దేశాల విజ్ఞప్తి

న్యూయార్క్, అక్టోబర్ 22—కంబోడియాలో సంఘర్షణకు తలపడిన నిన్న వర్గాల మధ్య సామరస్య సాధనకు, ప్రత్యక్ష సంప్రతింపులకు ఆయా వర్గాల వారిని తీసుకరావడానికి సమితి కార్యదర్శి డాక్టర్ కర్ట్ వాల్డీమ్ ప్రయత్నించాలని బ్రిటన్, కెనడా, జపాన్, మరొక 19దేశాలు కోరాయి.

శాంతియుత పరిష్కార సాధనకు సమితి కార్యదర్శి కృషిచేయాలనిఆదేశాలుకోరాయి. ఈ దేశాలు ఒక ముసాయిదా తీర్మానాన్ని సమితి జనరల్ అసెంబ్లీలో ప్రతిపాదించాయి.

ఈ కృషి ఫలితాలను పరిశీలించేంతవరకు మరి ఎట్టి చర్యను గైకొనరాదని కూడా ఆ ముసాయిదా తీర్మానంలో పేర్కొన్నారు.

జనరల్ లోన్‌నోల్ ప్రతిపాదిత వర్గాన్ని సమితినుంచి బహిష్కరించాలని చైనా నాయకత్వాన ప్రతిపాదించిన తీర్మానానికి వ్యతిరేకంగా ఈ తీర్మానం ప్రతిపాదన జరిగింది.

బంగ్లాదేశ్‌కు అత్యవసరంగా బియ్యం సప్లయి

ఇండోనీసియాకు వెళ్లే నౌక చిటగాంగ్‌కు మళ్ళింపు

న్యూయార్క్, అక్టోబర్ 22—అమెరికాలోని ఒక ఆహారధాన్యాల వ్యాపార సంస్థ ఇండోనీసియాకు పంపుతున్న 11,500 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని బంగ్లాదేశ్‌కు తరలించవలసిందిగా కోరారు.

ఐక్యరాజ్యసమితికి బంగ్లాదేశ్ చేసిన విజ్ఞప్తి మేరకు ఈ చర్యను గైకొన్నారు.

అమెరికా నుంచి బియ్యంతో ఈ నౌక ఇండోనీసియాకు బయలుదేరి, మార్గమధ్యంలో వుండగా, ఆ నౌకను చిటగాంగ్‌కు వెళ్ళవలసిందిగా ఆదేశించారు. ఈ నౌక చిటగాంగ్‌కు ఈ నెల 28 వ తేదీన చేరుతుంది.

సమితి అత్యవసర నిధినుంచి అమెరికా కంపెనీకి 50 లక్షల డాలర్లు చెల్లించారు.

దేశాల మధ్య అంతరాల నిర్మూలన

వైద్య కాంగ్రెస్‌కు పంపిన సందేశంలో ప్రధాని జ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబరు 22 — నిరుపేదలైన వారికికూడా ప్రాథమికమైన వైద్య సదుపాయాలు లభించేందుకు వివిధదేశాల మధ్య అసమానతలను తొలగించవలసిన ఆవశ్యకతను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి మొన్న చెప్పారు.

ఇక్కడి జరుగుతున్న 26 వ అంతర్జాతీయ ఫిజియాలజిస్టుల మహాసభకు నిన్న అరవ రోజున ఆమె ఒక సందేశం పంపుతూ, సంపద, హోదాలనుబట్టికాక, ప్రతిమనిషికి కనీస వైద్య సదుపాయం కల్పించాలని, ఇందుకు దేశాలమధ్య, ప్రజల మధ్య అసమానతలను తొలగించాలని ప్రధాని కోరారు.

శాస్త్రీయ పరిశోధనలలో నూతనాంశాలు అనేకం కనుగొన్నప్పటికి, ప్రపంచ మంతటికీ ఈ విజ్ఞానాన్ని విస్తరింపజేయలేదని, ఇలాంటి అవసరం వర్తమాన దేశాలకు మరింతగా వున్నదని ప్రధాని అన్నారు.

'చైనాపట్ల అమెరికా విధానంలో మార్పులేదు'

జార్జి బుష్ స్పష్టీకరణ

పీకింగ్, అక్టోబర్ 22— చైనాపట్ల వాషింగ్టన్ విధానంలో మార్పు వుండబోదని చైనాలోని అమెరికా లైజాన్ ఆఫీసుకు కొత్త అధిపతి జార్జి బుష్ నిన్న ఇక్కడ చెప్పారు.

రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత మెరుగుపరచుకొనడానికి పీకింగ్‌లో తమ కార్యాలయాన్ని నెలకొల్పుకుంటున్నట్టు ఆయన చెప్పారు.

1973 మేలో పీకింగ్‌లో అమెరికా లైజాన్ కార్యాలయాన్ని నెలకొల్పారు. ఇప్పటివరకు ఆ కార్యాలయానికి డేవిడ్ బ్రూస్ అధిపతి.

ఇంగ్లండ్ క్రికెట్ జట్టు ఆస్ట్రేలియా పయనం

లండన్, అక్టోబరు 22— విజయం సాధించగలంతన్న గట్టి విశ్వాసంతో 16 గురు సభ్యులు గల ఇంగ్లండ్ క్రికెట్ జట్టు నిన్న ఇక్కడ నుంచి ఆస్ట్రేలియాలో ఐదు నెలల పర్యటనకు బయలుదేరి వెళ్ళింది.

జట్టు మేనేజరు ఆలెక్ బెడ్సర్, జట్టులోని క్రీడాకారులందరూ ఐక్యంగా సాధించేందుకు పట్టుదలగా వున్నదన్నాడు. అక్టోబరు 30 న మొదటగా దక్షిణ ఆస్ట్రేలియా జట్టుపై మ్యాచ్‌లో ప్రారంభమయ్యే ఐదు నెలల పర్యటనలో ఉభయదేశాల మధ్య ఆరు టెస్టులు జరుగుతాయి.

ప్రపంచ వాలీ బాల్ పోటీలు

మెక్సికోసిటీ, అక్టోబరు 22—పోలెండ్, పశ్చిమజర్మనీ, జపాన్, రుమేనియా, చెకోస్లావాకియా, సోవియట్ యూనియన్‌లు ప్రపంచ వాలీబాల్ ఛాంపియన్ షిప్ పోటీ తుది రౌండ్‌కు చేరుకున్నాయి.

స్త్రీల విభాగంలో జపాన్, హంగరీ, రుమేనియా, సోవియట్ యూనియన్, దక్షిణ కొరియా, తూర్పుజర్మనీ తుది రౌండ్‌కు చేరుకున్నాయి.

క్రీడలలో రాజకీయాలకు ఖండన

వియూరి, అక్టోబర్ 22—క్రీడారంగంలో రాజకీయ అభిప్రాయాలు తొప్పించడాన్ని అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం అధ్యక్షుడు లార్డ్ కిల్లానిన్ ఖండించారు. ఇటీవల జరిగిన ఆసియా క్రీడోత్సవాలలో ఇజ్రేల్‌ను పాల్గొనకుండా నిరోధించడాన్ని మనసులో పెట్టుకుని ఆయన అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం 75 వ సమావేశంలో ఈ విధంగా అన్నారు.

మురుగప్ప గోల్డ్‌కప్ హాకీ

మద్రాసు, అక్టోబర్ 22— ఇక్కడ జరుగుతున్న మురుగప్ప హాకీ పోటీలో మీరట్‌కు చెందిన సిక్ రెజిమెంట్ నెట్ బొంబాయికి చెందిన మహీంద్ర అండ్ మహీంద్రను 2-00 గోలుతో ఓడించి సెమి ఫైనల్స్‌కు చేరుకున్నది.

నూజివీడులో అఖిల భారత చెడుగుడు పోటీలు

నూజివీడు, అక్టోబరు 22— నూజివీడు స్పోర్టింగ్ క్లబ్ ఆధ్వర్యాన 23 వ అఖిల భారత చెడుగుడు పోటీలు రేపటినుంచి ఒకటవ తేదీవరకు ఇక్కడ జరుగుతున్నాయి. ఒకటవ తేదీ సాయంత్రం 5-30 గంటలకు బహుమతి ప్రదానోత్సవం జరుగుతుంది.

కరీంనగర్‌లో వాలీబాల్ పోటీలు

"ఆంధ్రజ్యోతి" విలేకరి)

కరీంనగర్, అక్టోబరు 22—కీర్తిశేషులు కైసెన్ విజయ రఘునందనరావు మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంటు తెలంగాణా ప్రాంతానికి నవంబర్ 8 నుంచి 10 వ తేదీ వరకు కరీంనగర్‌లో జరుగుతుంది. ఎంట్రీలు పంపడానికి ఆఖరి తేదీ నవంబరు 2

వెలుపలి ప్రదేశాల నుంచి వచ్చే క్రీడాకారులకు ఉచిత వసతి సౌకర్యాలు కల్పిస్తారు. పాల్గొనదలచినవారు తమ ఎంట్రీలను శ్రీ బట్టు నారాయణ, ఉడిపిహోటల్ జ్యోతినగర్ కాలనీ, కరీంనగర్ అనే చిరునామాకు పంపవచ్చునని ప్రదాన కార్యదర్శి ఒక ప్రకటనలో తెలియచేశారు.

ఆసియా భద్రత ఒప్పందం

చైనా తీవ్ర ప్రాతికూల్యం

పీకింగ్, అక్టోబరు 22— అనువ్రతిలో చికిత్స పొందుతున్న చైనా ప్రధాని చౌఎన్-లైను దేశీష్ ప్రధాని పాల్ హార్ట్లింగ్ మొన్న కలుసుకొన్నారు.

76 సంవత్సరాల చౌఎన్-లైకు హృద్రోగ నిపుణులు చికిత్స చేస్తున్నారు.

దేశీష్ ప్రధాని గౌరవార్థం జరిగిన విందులో చైనా ఉపప్రధాని టెంగ్ హసియావో పింగ్ ప్రసంగిస్తూ ప్రస్తుత అంతర్జాతీయ అలజడికి మహాశక్తులు ప్రపంచంపై పెత్తనానికి చేస్తున్న ప్రయత్నాలే కారణమని అన్నారు.

భద్రతా సంధి చైనాకు అవసరంలేదని, ఈ సంధి లేకుండానే తమకు మిత్రులు లభిస్తున్నారని, ఒకరినుంచి మరొకరి రక్షణకు భద్రతా ఒప్పందం అవసరం లేదని ఆయన అన్నారు.

పోలీసు పటేల్ హత్య

పది మందికి యావజ్జీవ శిక్ష

బెల్గాం, అక్టోబరు 22—ఇక్కడకు ఎనిమిది కిలోమీటర్ల దూరంలోగల పంచోలి గ్రామం పోలీసు పటేల్‌ను హత్య చేశారనే అభియోగంపై, స్థానిక రెండవ అదనపు సెషన్స్ జడ్జి మొన్న పదిమందికి యావజ్జీవ శిక్ష విధించారు.

పోలీసు పటేల్‌కు, ఆయనకున్న ఆస్తిని పంచుచేస్తున్నవారికి వివాదం వున్నదని, పటేల్ తన సోదరుడు, కుమారుడు, నౌకరుతో పొలానికి వెళ్ళగా, అక్కడ అప్పటికే గడ్డి కోసుకుంటున్న 12 మంది ఆయనపై దాడిచేశారని ప్రాసిక్యూషన్ కథనం. ఈ దాడిలో పటేల్ మరణించగా, మిగతా నలుగురికి గాయాలు తగిలాయి.

హిందూమహా సముద్ర ప్రాంతం రక్షణ సమస్యలు

త్వరలో అమెరికా, బ్రిటన్‌ల చర్చలు

లండన్, అక్టోబర్ 22—హిందూమహాసముద్రం రక్షణ గురించి అమెరికాతో త్వరలో చర్చలు జరపగలమని బ్రిటన్ నిన్న ప్రకటించింది

రెండు దేశాల సీనియర్ దౌత్యోద్యోగులు, సైనికాధికారులు వచ్చే వారంలో వాషింగ్టన్‌లో కలుసుకొనడానికి ఏర్పాట్లు చేశారు.

సూయెజ్ కాల్వలో నౌకల రాకపోకల పునరుద్ధరణవల్ల రాగల చిక్కులతో సహా పెక్కు అంశాల గురించి వీరు చర్చలు జరుపుతారు. పర్షియన్ సింధు శాఖలో పెద్ద ఎత్తున నౌకాదళం పునికి గురించి కూడా వీరు చర్చిస్తారు.

ఆ ప్రాంతంలో రష్యన్‌ల పలుకుబడిని తగ్గించడానికి అమెరికా, దాని మిత్ర రాజ్యాలు గైకొనవలసిన చర్యల గురించి కూడా ఆ సమావేశంలో చర్చిస్తారు.

గార్షియా దీవిని పెద్ద నౌకాదళంగా అభివృద్ధి చేసే కృషిలో అమెరికాతో బ్రిటన్ సహకరించేది లేనిది కూడా ఆ సమావేశంలో చర్చిస్తారు.

గార్షియా దీవి అభివృద్ధికి అమెరికన్‌రిందారు.

కాంగ్రెసు తేలాయించిన 22.5 కోట్ల రూపాయలు ఇంతవరకు ఖర్చుచేయలేదు. దీనికి కారణం బ్రిటిష్ రేటు ప్రభుత్వం తన రక్షణ విధానంపై సమీక్ష పూర్తిచేయకపోవడమే.

హిందూమహాసముద్రంలో మరి నిన్న యుద్ధనౌకలుపుండాలన్న అమెరికా వాదనతో బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్ అంగీకరించినట్టు బ్రిటిష్ అధికారులు చెబుతున్నారు.

ఆర్థిక సంక్షోభం

మ్యూబా ప్రధాని రాస్ట్రో హెచ్చరిక

మెక్సికోసిటీ, అక్టోబరు 22— 1930 తరువాత పెద్ద ఆర్థిక సంక్షోభాన్ని అమెరికా ఎదుర్కొంటున్నదని, యుద్ధానికి దిగడం ద్వారా ఈ సంక్షోభం నుంచి బయటపడడానికి ప్రయత్నించవచ్చునని క్యూబా ప్రధాని ఫైడల్ కాస్ట్రో హెచ్చ

రేపే విడుదల! (ఉదయం ఆటలా!)

విజయవాడ : మేనక A/C
విశాఖపట్నం : మురారమహల్
గుంటూరు : రంగమహల్
రాజమండ్రి : లక్ష్మీటాకీస్
తెనాలి : శ్రీవెంకటేశ్వర

హిందూస్థాన్ కి ఖసమ్

రాజకుమార్ జి.కె.బాలరాజ్ పటారి, కంగరం: మురళీ మోహన్
విజయానంద్ అజయ్‌సహాని
చేతన ఆనంద్ కుటుంబిన
గాస్సు వారీ (ఉర్దు) చిత్రం!
చేతన ఆనంద్
శ్రీ మెజెస్టు రమణా జాలీ



మధురం
సరితి చిత్రంలో
ప్రతిపాటా మధురం...
ప్రతి మాటా
మధురాతి మధురం...

సిల్వర్ ప్రిన్స్
చేసిన వాగ్దానాలను నిలబెట్టుకొనే బ్లేడ్...
నున్నని శుభ్రమైన క్షౌరాలను
సమకూర్చే బ్లేడ్

సిల్వర్ ప్రిన్స్
కొరకు చేసుకొన్న ప్రతిసారి
ఆనందానుభూతినిచ్చేందుకు
Grant.6.TL

దక్షిణాసియా సమస్యలపై భుట్టోతో మాస్కో చర్చలు

మాస్కో, అక్టోబర్ 22— పాకిస్తాన్ ప్రధాని భుట్టో 24 వ తేదీన ఇక్కడకు వచ్చినప్పుడు సోవియెట్ నాయకులతో దక్షిణాసియా సమస్యల గురించి ప్రధానంగా చర్చించవగలరని ఇక్కడ అనుకుంటున్నారు.

భుట్టోతోపాటు పలువురు సలహాదార్లు కూడా మాస్కో వస్తున్నారు. భుట్టో కార్యక్రమం వివరాలను ఇంకా ప్రకటించవలసి వున్నప్పటికి ఆయన రెండు మూడు రోజులు మాస్కోలో గడపగలరని అనుకుంటున్నారు

అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ కిసింజర్‌ను భుట్టో ఇక్కడ కలుసుకోనేది లేనిది తెలియడం లేదు.

ఉపఖండంలో సాధారణ పరిస్థితి నెలకొనడానికి సత్వరమే చర్యలు గైకొనాలని భుట్టోను సోవియెట్ నాయకులు కోరవచ్చునని అనుకుంటున్నారు. అదే విధంగా అఫ్ఘనిస్తాన్‌తో వివాదాలను పరిష్కరించుకొనడానికి చొరవ తీసుకొనాలని కూడా పాకిస్తాన్ ప్రధానిని సోవియెట్ నాయకులు కోరవచ్చునని అనుకుంటున్నారు.

ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య సంబంధాలు మెరుగుపడడానికి ఇటీవల గైకొన్న చర్యలవల్ల సోవియెట్ యూనియన్ హర్షం వెలిబుచ్చింది.

ఆయుధ విసర్జన చేసినవారికి క్షమాభిక్ష ప్రదానం చేయగలమని భుట్టో చేసిన ప్రకటనవల్ల కూడా ప్రాన్దా హర్షం వెలిబుచ్చింది.

ప్రాంతీయ సహకారం సమస్య గురించి కూడా సోవియెట్ యూనియన్ తిరిగి చర్చలు జరపవచ్చు.

పారిశ్రామిక, వ్యవసాయాభివృద్ధికి అవసరమైన వస్తువులను కొనుగోలుచేయాలన్న సంకల్పంతో భుట్టో ఇక్కడకు వస్తున్నారు.

ఆదివారాలు తపాలా కార్యాలయాల మూసివేత

న్యూఢిల్లీ, అక్టోబరు 22— అన్ని ఆదివారాలు, మూడు జాతీయ సెలవుదినాలైన జనవరి 26, ఆగస్టు 15, అక్టోబరు రెండవ తేదీన, సంచారపోస్టాఫీసులతో అన్నితపాలా కార్యాలయాలను మూసివేయాలని తంతి, తపాలాశాఖ నిశ్చయించింది. ఈ నిర్ణయం నవంబరు ఒకటినుంచి అమలులోకివస్తుంది.

టెలిగ్రాఫ్ కార్యాలయాలు ఇప్పటి మాదిరిగానే పనిచేస్తాయి.

సెలవుదినాలలో ఆర్టికిల్స్‌ను అలస్యరుసుంతో పోస్టుచేసే సౌకర్యాన్ని, తపాలా బిళ్ళల విక్రయాన్ని, సెంట్రల్, డిపార్ట్‌మెంటల్ టెలిగ్రాఫ్ కార్యాలయాలు, అర్. ఎం. ఎస్. ఆఫీసులు, పోస్టాఫీసుల టెలిగ్రాఫ్ బ్రాంచీలలో ఏర్పాటుచేస్తారు. కొన్ని ప్రధాన ప్రాంతాలలోని పోస్టాఫీసులను ఆదివారాలు, జాతీయ సెలవు దినాలలో కూడా ఉదయం పదినుంచి సాయంత్రం ఆరువరకు తెరచివుంచుతారు.

నవంబరు ఒకటినుంచి టెలిగ్రాఫ్ పనియార్డరుల చెల్లింపువుండదు.

సరసిగొండసహళ్ళిలో ఒకేకుటుంబానికి చెందిన నలుగు పిల్లలు అక్టోబర్ 19 వ తేదీన అనుకోంజా ప్రక్కనేవున్న కాల్వలోకి పడిపోయి దుర్మరణం చెందినట్టు విశ్వసనీయమైన వార్త.

నిర్విచారం

స్టేట్ బ్యాంక్ ట్రావెలర్స్ చెక్కులతో ప్రయాణం
చేస్తున్నప్పుడు మీకు లభించేది అదే మరి

స్టేట్ బ్యాంక్ ట్రావెలర్స్ చెక్కులు అంటేనే పరిపూర్ణమైన రక్షణ
ఎందుకంటే ఇవి ఒకవేళ పోతే మీకు సొమ్ము పూర్తిగా తిరిగి లభిస్తుంది
అంతేగాకుండా మీరు మరోసారి సంతకం చేస్తేనేగాని వీటిని
మరెవ్వరూ నగదుగా మార్చుకోలేరు

ఈ ట్రావెలర్స్ చెక్కులు ఎంతో అనువైనవి వీటిని ఏ స్టేట్ బ్యాంక్
ఆఫీసులోనైనా సరే నగదుగా మార్చుకోవచ్చు వీటిని ఎవరైనా సరే—
స్టేట్ బ్యాంక్‌లో కాతాలేనివారైనా సరే—కొనుక్కోవచ్చు
భారతదేశంలో 10 000కు పైగాగల బోర్డులో వీటిని మార్చుకోవచ్చును
వీటిని మీరు ఉపయోగించనంతవరకూ మార్చుకోవచ్చు.
కారణం వీటికి కాలపరిమితి ఎమీ లేదు
ఇవి అదనంగా ఎమీ కమిషన్ చెల్లించే పని లేకుండా
రూ 50 రూ 100 రూ 500 విలువలలో లభిస్తాయి.
మరో విశేషం—ఇప్పుడు స్టేట్ బ్యాంక్ ట్రావెలర్స్ చెక్కులు
ఆకర్షణీయమైన సరికొత్త రంగులలో అందమైన డిజైన్లలో లభిస్తాయి

స్టేట్ బ్యాంక్ ట్రావెలర్స్ చెక్—
డబ్బును తీసుకొని వెళ్ళేందుకు ఎంతో
సురక్షితమైన, సౌలభ్యమైన మార్గం

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10, Editor : Narla Venkateswara Rao